

ఆసీస్ చేతిలో
టీమిండియా ఘోర ఓటమి..


RNI: TELTEL 02103

# గ్రామ దండోరా

అక్షరం నా ఆయుధం

తెలుగు దినపత్రిక

21 -3-2023 మంగళవారం

KN CREATIONS & PUBLICATIONS

సంపుటి : 1 సంచిక : 50 పేజీలు : 3




శ్రీనగర్, జమ్ము: తులిప్ గార్డెన్ ప్రారంభోత్సవం



# కొడుకు...కూతురు ఓ తండ్రి


## కేసీఆర్‌కు తలనొప్పిగా మారిన లిక్కర్ స్కామ్...లీకేజ్ స్కామ్

గ్రామ దండోరా, హైదరాబాద్:

మార్చి 16వ తేదీన మరోసారి రావాలని నోటీసులు జారీ చేయగా రాలేకపోతున్నట్లు ఈడీకి తెలిపారు. అదే సమయంలో ఈడీకి విచారణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసులు ఫైల్ చేశారు. దీనిపై ఈనెల 24 విచారణ జరగనుండగా, సోమవారం మరోసారి ఈడీ విచారణకు హాజరయ్యయారు కవిత. ఇదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిందని అనుకుంటే, ఇప్పుడు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో ఒక్కసారిగా నిరుద్యోగులు రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తున్నారు. ఈ లీకేజ్ వ్యవహారంలో స్వయంగా కేటీఆర్ పీఏ హస్తం ఉందంటూ ప్రతిపక్షాలు లొల్లి మొదలెట్టాయి. ఒకేసారి అటు కుమార్తె ఇటు కొడుకు పై వస్తున్న ఆరోపణల నడుమ ముందస్తు ఎన్నికలకు వెళదామనుకున్న గులాబీ బాస్ ఇప్పుడు ముప్పేట దాడులు ఎదుర్కొంటున్నారు.

ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో ఇప్పటికే నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలను కూడా రద్దు చేసి మరోమారు నిర్వహిస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో గ్రూప్ 1 పరీక్ష రాసిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన చేయడం మొదలుపెట్టారు. పరీక్షా పత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేటీఆర్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో ఇప్పటికే చర్చలు జరిపారు. లీకేజీ వ్యవహారంపై ఆరా తీశారు. దీనిపై కేసీఆర్ మీడియా సమావేశం సైతం నిర్వహించారు. సిట్ సైతం దీనిపై విచారణ జరుపుతున్నది. ఒకే సమయంలో కేసీఆర్, కేటీఆర్, కవితలు వివిధ అంశాలపై చిక్కుల్లో పడటంతో బీఆర్ఎస్ నేతలు అప్రమత్తమయ్యారు. ఈ చిక్కుల నుండి బయటపడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

మిగతా 2లో



*తెలంగాణలో పరిణామాలు క్షణక్షణానికి మారిపోతున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితను ఈడీ ప్రశ్నిస్తోంది. గతంలో సీబీఐ హైదరాబాద్‌లో కవిత ఇంటికి వచ్చి విచారించింది. ఆ తరువాత మార్చి 11 వ తేదీన ఈడీ విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేయడంతో ఢిల్లీ వెళ్లి ఈడీ ఆఫీసులో విచారణకు హాజరయ్యారు.*

## కబ్జాలో దూసుకుపోతున్న

# చిన్న బాబా?

కుత్బుల్లాపూర్ నియోకవర్గం, గాజులరామారం డివిజన్లోని ప్రభుత్వ భూములు అమ్మి సొమ్ము చేసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే అనుచరులు లక్షలు, కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు. లాల్ సాహబ్ గూడ పరిధిలోని సర్వే నంబర్ 342, 342/1 లోని పదెకరాల ప్రభుత్వ భూమిని కాజేసి, అందులో అరవై గజాల చొప్పున ప్లాట్ లు చేసి, ఒక్కో ప్లాట్ ను పది లక్షల నుండి పద్దెనిమిది లక్షల వరకు అమ్ముకుంటూ దండుకుంటున్నాడు ఇక్కడి మాస్టర్ మైండ్ లాండ్ గ్రాబర్ మద్దెల సాయిబాబ. పదెకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్ లుగా మార్చి ఇప్పటికే మూడు వందల ఇండ్లను అక్రమంగా నిర్మించారు ఇక్కడి కబ్జాకోరులు. అయినా కూడా వీరిపై చర్యలు మాత్రం శూన్యంగానే కనిపిస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే ఈ మాస్టర్ మైండ్ ల్యాండ్ గ్రాబర్ ఎప్పటికప్పుడు డమ్మీ రూములను నిర్మించి కూల్చివేతలకు వచ్చిన రెవెన్యూ అధికారులకు వాటిని చూపిస్తాడు. దీంతో ఫోటో షూట్ ల కోసం ఎదురుచూస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి, తహశీల్దార్ సంజీవ రావు వాటిని కూల్చివేసి షూటింగు పూర్తి చేసుకుని అక్కడనుండి వెళ్లిపోతారు. ఇదంతా కూడా ఓ పథకం ప్రకారం జరుగుతుంది. దీని వెనుక ఎవరున్నారు, ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యే వివేక్ మొద్దు నిద్రలో ఎందుకున్నాడు అనే అంశాలతో 'గ్రామ దండోరా' ప్రత్యేక కథనం మీ ముందుకు..

3 లో





# ఇసుకదందాపై పోలీసుల నజర్

దర్యాప్తు చేపట్టిన సిపి రంగనాథ్

2 లో

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విచారణకు

# కవిత హాజరు

పిళ్లయ్‌తో కలిపి కవితను..ఫేస్ టూ ఫేస్ విచారణ

వందకోట్ల లావాదేవీలపైనే ప్రధానంగా ఇడి దృష్టి

అభిషేక్ బోయినపల్లికి
మధ్యంతర బెయిల్ నిరాకరణ

2 లో



చట్టంపై గౌరవంతోనే కవిత విచారణకు
హాజరు: ఎంపి రంజిత్ రెడ్డి

# ఏపీ అసెంబ్లీలో తీవ్ర ఉద్రిక్తత

సభలో పరస్పరం తోసుకున్న ఎమ్మెల్యేలు

పరస్పరం దాడి చేసుకున్న వైసిపి, టిడిపి నేతలు

2 లో



## ఉద్రిక్తంగా అంగన్వాడీల

# చలో విజయవాడ

విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆందోళన

ఎక్కడిక్కడ అంగన్‌వాడీల అరెస్ట్

నగరంలోకి రాకుండా అడ్డుకున్న పోలీసులు

నిరసనలపై ఉక్కుపాదం
మోపడంపై లెఫ్ట్ ఆగ్రహం

2 లో

## ఇసుకదందాపై పోలీసుల నజర్

**వరంగల్:** వరంగల్‌లో ఇసుక దందా జోరుగా జరుగుతోంది. నకిలీ వేబిల్స్‌తో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ ఇసుక అక్రమ రవాణాపై దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా అక్రమ దందా నడుపుతున్న లారీ ఓనర్లపై కేసు నమోదు చేసి, రవాణాకు పాల్పడిన లారీలను సీజ్ చేశారు. జిల్లాలో ఎక్కడ చూసినా నకిలీ వేబుల్స్ తో అక్రమ ఇసుక రవాణా జరుపుతున్నారని, వాళ్లపై తగిన చర్యలు తీసుకుంటామని సీపీ రంగనాథ్ అన్నారు. దీనికోసం టాస్క్ ఫోర్స్ తో కలిసి సంయుక్తంగా రైడ్స్ జరుపుతున్నట్లు రంగనాథ్ తెలిపారు. నకిలీ ఇసుక రావాణా వరంగల్ నుంచి పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారని రంగనాథ్ తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి నష్టం ఏర్పడుతుందని వెల్లడించారు. ఫేక్ బిల్స్ తో దందా నడుపుతున్న వాళ్ల ల్యాప్ టాప్స్ స్వాధీనం చేసుకున్నామని, అందులో 15వందలకు పైగా ఫేక్ బిల్స్ ను గుర్తించినట్లు రంగనాథ్ తెలిపారు. ఈ దర్యాప్తును మరింత ముమ్మరం చేసి వీలైనంత మందిని పట్టుకొని ఇసుక దందాని ఆపే ప్రయత్నం చేస్తున్నట్లు రంగనాథ్ వెల్లడించారు.

## ఉద్రిక్తంగా అంగన్వాడీల చలో విజయవాడ

**విజయవాడ:** అంగన్వాడీలు చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తంగా మారింది. నగరంలకి రాకుండా వారిని అడ్డుకున్నారు. బారికేడ్లు పెట్టి నిర్బంధించారు. సోమవారం ఉదయం విజయవాడ ధర్నా చౌక వద్దకు చేరుకున్న వందలాది అంగన్వాడీలను పోలీసులు బలవంతపు అరెస్టులు చేశారు. దౌర్జన్యంగా పోలీసులు లాక్కెళ్లడంతో పలువురు మహిళలకు గాయాలయ్యాయి. పోలీసుల నిర్బంధాన్ని లెక్కచేయ కుండా అంగన్‌వాడీలు దూసుకుని వచ్చారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్టయిన వారిలో అంగన్వాడి యూనియన్, సిఐటియు నేతలు సిహెచ్.నర్సింగరావు, సుబ్బారావమ్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు, తదితరులున్నారు. విజయవాడలో అరెస్ట్ అయిన అంగన్వాడి మహిళలతో పోలీస్ స్టేషన్లన్నీ కిక్కిరిశాయి. కళ్యాణ మండపాల్లో ను అంగన్వాడీలను నిర్బంధించారు. అయినప్పటికీ నిరసనకారులు తమ ఆందోళనలను పోలీస్ స్టేషన్లలో కొనసాగించారు. ఏలూరు రోడ్డు, పడవల రేవు, బిఆర్‌టిఎస్ రోడ్ లో అంగన్వాడీలు బైఠాయించి నిరసన చేపట్టడంతో కాసేపు ట్రాఫిక్ స్తంభించింది. అంగన్వాడీలపై ప్రభుత్వ దమనకాండను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ఖండించారు. చలో విజయవాడకు తరలివస్తున్న అంగన్వాడీలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎక్కడికక్కడ అరెస్టుల పర్వం కొనసాగించారు. ఈ నేపథ్యంలో ... సిహెచ్.బాబురావు మాట్లాడుతూ ... సిఐటియు పిలుపుమేరకు ఆందోళనకు వస్తున్న అంగన్వాడీ మహిళలను దౌర్జన్యంగా అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీల ఆందోళనకు సిపిఎం మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ల వద్ద అంగన్వాడీలకు సిఐటియు, సిపిఎం నేతలు సంఘీభావం తెలుపుతున్నారని అన్నారు. పెత్తందారులపై యుద్ధం అంటూ పేద మహిళ అంగన్వాడీలపై ప్రభుత్వం యుద్ధం చేస్తున్నదని విమర్శించారు. ముందస్తు అనుమతి కోరినా ధర్నాకు అనుమతి ఇవ్వకుండా వచ్చినవారిని వచ్చినట్టు విచక్షణారహితంగా అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంగన్వాడీల కోర్కెలపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని, వారి చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీలు సోమవారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నుంచి నిర్బంధాన్ని ప్రయోగించారు. పలు జిల్లాల్లో అంగన్‌వాడీలను, సిఐటియు నాయకులను అడ్డుకొని అరెస్టు చేశారు. ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. కొందరిని గఅహ నిర్బంధంలో ఉంచారు. కొందరికి 149 సిఆర్‌పిసి కింద నోటీసులు ఇచ్చారు. విజయనగరంలో జిల్లాలో 91 మంది అంగన్‌వాడీలను, పలువురు సిఐటియు నాయకులను అరెస్టు చేసి బబ్బిలి, బాడంగి, విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, ఎమ్మిగనూరు, మంత్రాలయంలో పలువురు సిఐటియు, అంగన్‌వాడీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. చిప్పగిరి మండలంలో అంగన్‌వాడీ వర్కర్లను గఅహ నిర్బంధంలో ఉంచారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి జిల్లా పుత్తూరులో బస్సులో విజయవాడ బయలుదేరిన అంగన్‌వాడీలను, సిఐటియు నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వారికి భోజనం కూడా పెట్టలేదు. అనంతపురం జిల్లా గుంతకల్లులో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రేష్మాను రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు యం.శోభారాణి, కార్యకర్త నీరజ, ఆయాలు జి.భాగ్యలక్ష్మి, జి.కోటేశ్వరిని చంటి పిల్లలతో సహా స్టేషన్‌కు పిలిపించి పోలీసులు నోటీసులు ఇచ్చారు. సిపిఎం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావును పోలీసులు గృహనిర్బంధం చేశారు. చలో విజయవాడకు వెళ్తే చర్యలు తీసుకుంటామంటూ ఆ జిల్లాలోని అంగన్‌వాడీలకు సెక్షన్ 149 సిఆర్‌పిసి కింద నోటీసులు అందించారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, శ్రీసత్యసాయి, పల్నాడు, కడప, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో పలువురు అంగన్‌వాడీలు, సిఐటియు, ఐద్వా నాయకులకు పోలీసులు ముందస్తు నోటీసులు అందజేశారు. ఈ జిల్లాల్లో పలువురిని గృహ నిర్బంధంలో ఉంచారు.

## కరోనాపై అప్రమత్తం అయిన వైద్యశాఖ

**హైదరాబాద్:** ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌పై తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. కొత్తగా కేసులునమోదవుతున్న నేపథ్యంలో ఆ దిశగా వైద్యఆరోగ్య శాఖ యంత్రాంగం అప్రమత్తమైంది. వ్యాప్తి వార్తల నేపథ్యంలో అధికారులు కరోనా నివారణను దృష్టిలో పెట్టుకుని అనుమానితులను గుర్తించి భయాన్ని పోగొట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొవిడ్-19 వ్యాప్తి నిరోధానికి తీసుకున్న చర్యల మేరకు అధికారులు కృషి చేస్తున్నారు. మంత్రి హరీష్ రావు ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి ఆరా తీస్తున్నారు. ఆదేశాల మేరకు జిల్లాల్లోనూ వైద్య శాఖ అప్రమత్తమైంది. వైద్య విద్యార్థుల సహకారంతో అనుమానితులను పర్యవేక్షించనున్నారు. వ్యాధి అనుమానితులు దవాఖానకు వస్తే వెంటనే శాంపిల్స్ తీసుకుని పంపించేలా ఏర్పాట్లు చేశారు. కరోనా వైరస నివారణకు అవగహన ఒక్కటే నివారణకు మార్గం అని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్నారు. కరోనా వ్యాధికి వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చినందున భయాలు లేకుండా అందరూ టీకా తీసుకోవాలని మంత్రి హరీష్ రావు అన్నారు. దీనిపై ప్రజలకు అవగహన కల్పించి వారిని వైరస్‌బారిన పడకుండా కాపాడాలన్నారు.

# కొడుకు...కూతురు ఓ తండ్రి

మొదటి పేజి తరువాయి

కాగా సంచలనం సృష్టించిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీల సెగ జగిత్యాల జిల్లాకు తాకింది. ఈ లీకుల వ్యవహారంలో మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతి కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో ఏ2గా ఉన్న రాజశేఖర్ రెడ్డిది మల్యాల మండలం తాటిపెల్లి గ్రామం కావడం, ఈయనకు తిరుపతి స్నేహితుడు కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ క్రమంలోనే రెండురోజులుగా ఆయా గ్రామాల్లో విజిలెన్స్ అధికారులు ఎంక్వైరీ చేస్తుండగా పలు ఆసక్తికరమైన అంశాలు బయటకు వస్తున్నాయి. మల్యాల మండలంలో పది మందికి గ్రూప్1 ప్రిలిమ్స్‌లో 75- నుంచి 100 మార్కులు రాగా, వీరిలో ఏడుగురు బీఆర్ఎస్ లీడర్లు, వారి సంబంధీకులే ఉన్నట్లు తెలుస్తున్నది.



**అభ్యర్థుల్లో కొండగట్టు డైరెక్టర్, ఎంపీటీసీ**

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీల కేసులో ఏ2గా ఉన్న రాజశేఖర్ రెడ్డి స్వగ్రామం మల్యాల మండలం తాటిపెల్లి. అదే మండలంలోని పోతారం.. కేటీఆర్ పీఏ తిరుపతి స్వగ్రామం. దీంతో రెండు రోజులుగా విజిలెన్స్ ఆఫీసర్లు అక్కడ ఎంక్వైరీ చేస్తున్నారు. తిరుపతికి సన్నిహితంగా ఉండే కొండగట్టు దేవస్థానం డైరెక్టర్, తిరుపతి సామాజిక వర్గానికి చెందిన ఓ ఎంపీటీసీ.. గ్రూప్1 ప్రిలిమ్స్‌లో మంచి మార్కులు సాధించినట్లు తెలుస్తున్నది. వయసు పైబడినా వీరిద్దరు గ్రూప్‌వన్‌రాయడం, అందులో 100 మార్కుల దాకా రావడం, తిరుపతికి సన్నిహితులు కావడంతో ఆఫీసర్లు వీళ్లిద్దరినీ ప్రశ్నించారు. గతంలో ఏమీ లేని వీరిద్దరిలో ఒకరు ఇటీవలే రూ. 60 లక్షల విలువైన ఇల్లు కొనుగోలు చేయగా, మరొకరు రూ.20 లక్షలతో కారు కొనడం గమనార్హం. వీటికి డబ్బులు ఎలా వచ్చాయి అనే విషయం ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఏ2 గా ఉన్న రాజశేఖర్ తన స్వగ్రామం తాటిపెల్లిలో తన స్నేహితుడి ద్వారా లావాదేవీలు జరిపాడని, చుట్టు ప్రక్కల గ్రామాల్లో అభ్యర్థులు, యువకుల వద్ద రూ.2-3 లక్షల వరకు వసూలు చేశాడని ఆఫీసర్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. పోతారానికి చెందిన ఓ బీఆర్ఎస్ నేత కొడుకు, మల్యాలలోని ఓ గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ నేత కుటుంబ సభ్యులు, పోతారం గ్రామానికి చెందిన ఓ జడ్పీటీసీ అనుచరుడుగా పేరున్న బీఆర్ఎస్ లీడర్, అతని బంధువు క్వాలిఫై అయినట్లు తెలుస్తున్నది.

మాటకు మాట అన్నట్లుగా ఎక్కడా తగ్గేదే లె అన్నట్లుగా వ్యవహరించే మంత్రి కేటీఆర్ తాజాగా అందుకు భిన్నంగా మౌనంగా ఉండటం ఇప్పుడు కొత్త పరిణామంగా చెప్పాలి. టీఎస్ పీఎస్సీ పేపర్ల లీకేజీ ఉదంతం.. అటు తిరిగి ఇటు తిరిగి చివరకు తన పేషీ మీదకు రావటం.. తన పీఏ తిరుపతి వైపు వేలెత్తి చూపిస్తున్న వైనంపై కేటీఆర్ నుంచి స్పందన బలంగా ఉంటుందని.. తీవ్రంగా కొట్టిపారేయటమే కాదు.. తమ పేషీకి ఎలాంటి సంబంధం లేదన్న విషయాన్ని ఆయన చెబుతారని ఆశించారు. అందుకు భిన్నంగా కేటీఆర్ నుంచి ఎలాంటి రియాక్షన్ లేకపోవటం ఇప్పుడు చర్చగా మారింది. మంత్రి కేటీఆర్ మౌనాన్ని ఏ రీతిలో చూడాలన్నది గులాబీ వర్గాల్లోనూ ప్రశ్నగా మారింది. తెలంగాణలోని మిగిలిన నేతలకు.. టీపీసీసీ చీఫ్ రేవంత్ కు ఒక తేడా ఉంది. ఇప్పుడు రేవంత్ చేసిన ఆరోపణలే .. ఆయనకు ముందుగా టీ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ నోటి నుంచి వచ్చాయి. కాకుంటే.. బండి కంటే మరింత మెరుగైన సమాచారాన్ని రేవంత్ వినిపిస్తున్నారు. బండి చేసిన ఆరోపణలపై స్పందించిన కేటీఆర్.. సంజయ్ కు తలకాయ ఉందా అంటూ ఫైర్ కావటం తెలిసిందే.

మరి.. బండిని అన్నేసి మాటలన్న కేటీఆర్.. రేవంత్ చేసిన ఘాటు ఆరోపణలపై ఎందుకు పెదవి విప్పటం లేదన్నది ప్రశ్నగా మారింది. కేటీఆర్ పీఏ తిరుపతిపై చేసిన ఆరోపణలే కాదు. పేపర్ల లీకేజీ ఉదంతంలో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజశేఖర్ రెడ్డి కి టీఎస్ పీఎస్సీలో ఉద్యోగం ఇప్పించిందే తిరుపతి అన్న కొత్త విషయాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ఇది సరిపోదన్నట్లుగా మంత్రి కేటీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యల్లోని డొల్లతనం పైనా నిలదీశారు.

# ఏపీ అసెంబ్లీలో తీవ్ర ఉద్రిక్తత

**అమరావతి:** ఏపీ అసెంబ్లీలో ఉద్రిక్తత నెలకొంది. పోడియం వద్ద నిసనకు దిగిన టిడిపి ఎమ్మెల్యేలపై అధికార వైసిపి సభ్యులు దాడికి దిగారు. దీంతో టిడిపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి కిందపడ్డారు. ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, వైసీపీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు మధ్య ఘర్షణ జరిగింది. శాసనసభలో చర్చ జరుగుతుండగా టీడీపీ సభ్యులు నిరసన తెలిపారు. అనంతరం టీడీపీ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. దీనిపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వైసీపీకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కూడా అక్కడికి చేరుకున్నారు. దీంతో టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యేల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. బాలవీరాంజనేయస్వామి, సుధాకర్‌బాబు మధ్య ఈ ఘర్షణ జరిగింది. సుధాకర్‌బాబును అడ్డుకున్నారు టీడీపీ ఎమ్మెల్యేలు. సుధాకర్‌బాబుకు మద్దతుగా వైసీపీ ఎమ్మెల్యేలు వెళ్లారు. టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యేల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తడంతో సభ వాయిదా పడింది. అసెంబ్లీ వెల్‌లో టీడీపీ సభ్యుల నిరసనకు దిగారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజు సోమవారం ప్రారంభం అయ్యాయి.సభ ప్రారంభమైన కాసేపటికే అసెంబ్లీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యేలమధ్య ఘర్షణ వాతావరణం తలపించింది. పరస్పరం టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యేలు సవాళ్లు విసురుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యే బాలవీరాంజనేయ స్వామిపైవైసీపీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు దాడి చేశారు. దీంతో వెంటనే స్పీకర్ పోడియాన్ని టీడీపీ సభ్యులు చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. జీవో నెం. 1 రద్దుకు టీడీపీ సభ్యుల డిమాండ్ చేశారు. పోడియం దగ్గర జీవో నెం.1కి వ్యతిరేకంగా టీడీపీ సభ్యులు పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు. తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడడంతో సభను స్పీకర్ వాయిదా వేశారు. ఈ క్రమంలో అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామిపై వైసీపీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు దాడి చేసి.. స్పీకర్ పోడియం కిందకు నెట్టివేశారు. దీంతో స్పీకర్ పోడియం మెట్ల వద్ద ఎమ్మెల్యే స్వామి కిందపడిపోయారు. అలాగే మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దగ్గర ప్లకార్డ్ లాక్కోని నెట్టేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో టీడీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో కింద కూర్చోని నిరసన చేపట్టారు. జీవో నంబర్1రద్దు చేయాలంటు టీడీపీ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియంను ముట్టడించారు. దీంతో స్పీకర్ చైర్ దగ్గరకు వెళ్తారా అంటూ వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేశారు. ఈ క్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం కీలక రూలింగ్ ఇచ్చారు. ఇకపై సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పీకర్ పోడియం దగ్గరకు రాకూడదని స్పష్టం చేశారు. అలా వస్తే ఆటోమేటిక్‌గా సస్పెండ్ అవుతారుని చెప్పారు. ఈ రూల్ విషయంలో ఇకపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సభ గౌరవాన్ని, హోదాలకు తగ్గించే విధంగా టీడీపీ ఎమ్మెల్యేలు ప్రవర్తించడం కరెక్ట్ కాదన్నారు స్పీకర్. ఇలాంటి ఘటనలు మరోసారి జరగ కుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని.. అందుకే రూలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. అటు టీడీపీ సభ్యుల తీరు అత్యంత హేయంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు స్పీకర్. ఇక అసెంబ్లీ గొడవ వివాదం ప్రివిలేజ్ కమిటీకి చేరనుంది. ప్రివిలేజ్ కమిటీకి పంపాలంటూ మంత్రి ఆదిమూలపు సురేష్ చేసిన విజ్ఞప్తికి స్పీకర్ తమ్మినేని అంగీకరించారు. అయితే తనపై టీడీపీ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి దాడి చేశారని వైసీపీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు అన్నారు. తనపై కక్షకట్టి గత రెండేళ్లుగా పలుసార్లు దాడికి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇరు వర్గాలు ఒకరిపై.. ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. అసెంబ్లీలో జరిగిన ఘర్షణపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య పరస్పరం విమర్శలకు దారితీసింది. టీడీపీ సభ్యులు దాడి చేశారంటూ వైసీపీ ఎమ్మెల్యేలు చెప్పారు. జీవో నెంబర్ వన్ పై నిరసన తెలుపుతున్న తమపైనే దాడి చేశారంటూ టీడీపీ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో టీడీపీ సభ్యుల ప్రవర్తనపై మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సస్పెండ్ కావాలన్న ఉద్దేశంతోనే సభకు వస్తున్నారని ఆరోపించారు. ఏకంగా స్పీకర్‌పైనే దాడి చేసే పరిస్థితికి టీడీపీ సభ్యులు దిగజారారని విమర్శించారు. స్పీకర్‌కు రక్షణగా వెళ్లిన ఎమ్మెల్యేలు ఎలీజా, సుధాకర్‌బాబుపైనా దాడికి దిగడం దారుణం అంటూ మండిపడ్డారు. అయితే పార్లమెంటు నుంచి వచ్చిన సభా సంప్రదాయాలనే ఏపీ శాసనసభ అనుసరిస్తోందని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై దాడి ఘటనపై ఆయన మాట్లాడుతూ... టీడీపీ సభ్యులు తనను సీటు నుంచి తోసేందుకు ప్రయత్నించారని అన్నారు. కాగితాలు చింపి తనపై వేసేందుకు ప్రయత్నించినా తాను వాటిని పూవులుగానే భావించానని, తానేమి గౌతమ బుద్ధుడిని కాదని అన్నారు. శ్రీరామ చంద్రుడు లాంటి నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభలో ఉన్నారని, రావణాసురులను ఎలా సంహరించాలో ఆయనకు తెలుసునని తమ్మినేని సీతారాం అన్నారు. టీడీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు అత్యంత హేయమని, సభకు, సభాపతి స్థానానికి గౌరవం లేకుండా వ్యవహరించారని విమర్శించారు. టీడీపీ సభ్యులు నిరసన తెలియచేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. కానీ సభ్యుల ప్రవర్తన గర్హనీయం, ఆక్షేపణీయమని అన్నారు. సభ్యులు పోడియం వద్ద, సభాపతి స్థానం వద్దకు వచ్చి ఆటంక పరిస్తే ఆటోమేటిక్‌గా సస్పెన్షన్ అయ్యేలా రూలింగ్ ఉందని తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విచారణకు కవిత హాజరు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విచారణ సాగుతోంది. ఇడి విచారణకు ఎమ్మెల్సీ, కెసిఆర్ కూతురు కవిత సోమవారం ఉదయం హాజరయ్యారు. మరోవైపు ఇదే కేసులో నిందితుడైన అభిషేక్ బోయినపల్లికి మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు నిరాకరించింది. ఈడీ విచారణకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హాజరవుతారా లేదా అన్న అనుమానాలు వచ్చినా..చివరకు హాజరయ్యారు. ఈ నెల 20న హాజు కావాలని ఇచ్చిన నోటీసులతో ఆమె హాజరయ్యారు. దీంతో ఆమెను అధికారులు విచారిస్తున్నారు ఈడీ అధికారులు. ప్రధానంగా 100 కోట్ల రూపాయల లావాదేవీలపైనే ప్రశ్నలు వేస్తున్నట్లు తెలుస్తుంది. ఢిల్లీ లిక్కర్ పాలసీలో.. సౌత్ గ్రూప్ పాత్ర ఏంటీ.. ఆ లావాదేవీలు ఎలా జరిగాయి.. ఎవరెవరు ఆ డబ్బులను సమకూర్చారు.. సౌత్ గ్రూపులో మీ పాత్ర ఏంటీ అంటూ ఎమ్మెల్సీ కవితను విచారిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్న ఆప్ లీడర్ మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లయ్ ఇచ్చిన సమాచారంతోపాటు రిమాండ్ రిపోర్టులో వాళ్లిద్దరూ చెప్పిన సమాచారం ఆధారంగా కవితను ప్రశ్నిస్తున్నారు ఈడీ అధికారులు. పిళ్లయ్‌తో కలిపి కవితను.. ఫేస్ టూ ఫేస్ విచారిస్తున్నారు. ఆప్ పార్టీకి ఇచ్చిన డబ్బు విషయంలోనే ప్రధానంగా విచారణ జరుగుతున్నట్లు తెలుస్తుంది. బ్యాంక్ స్టేట్ మెంట్స్, ఇతర డాక్యుమెంట్లపై ఆరాతీస్తున్నారు. మరోవైపు ఇదే కేసులో నిందితుడైన అభిషేక్ బోయినపల్లికి మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు నిరాకరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడి.. జైల్లో ఉన్న అభిషేక్ బోయినపల్లి మధ్యంతర బెయిల్ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేసిన న్యాయస్థానం.. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 12వ తేదీకి వాయిదా వేసింది.



ఢిల్లీ లిక్కర్ స్కాంలో అభిషేక్ బోయినపల్లి.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. పిల్లల స్కూల్ అడ్మిషన్ కోసం హాజరుకావాల్సి ఉందని.. బెయిల్ ఇవ్వాలని కోరారు ఆయన. స్కూల్ లో పిల్లల అడ్మిషన్ కోసం నేరుగా హాజరుకావాల్సి ఉందని.. వారి భవిష్యత్, చదువులను దృష్టిలో పెట్టుకుని బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో అభిషేక్ బోయినపల్లి కోరారు. ఈ కేసులో ఈడీ విచారణ కొనసాగుతుంది. ఇప్పటికే 12 మందిని అరెస్ట్ చేయగా.. సౌత్ గ్రూపులో ఎమ్మెల్సీ కవిత పాత్రపై విచారణ కొనసాగుతుందని.. ఈ సమయంలో నిందితులకు బెయిల్ ఇవ్వటం ద్వారా సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. విచారణ పూర్తి కాకుండా బెయిల్ ఇవ్వొద్దని.. నిందితులు, అనుమానితులందరి విచారణ ఇంకా కొనసాగుతుందని కోర్టులో ఈడీ స్పష్టం చేసింది. పిటిషన్ ను పరిగణలోకి తీసుకున్న ఢిల్లీ హైకోర్టు.. అభిషేక్ బోయినపల్లి మధ్యంతర బెయిల్ పిటిషన్ పై విచారణను ఏప్రిల్ 12వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలావుంటే చట్టంపై గౌరవంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణకు హాజరవుతున్నారని ఎంపీ రంజిత్ రెడ్డి వెల్లడించారు. ఈడీ విచారణకు భయపడి కాదని.. చట్టంపై గౌరవంతో కవిత వెళ్తున్నారాని తెలిపారు. విపక్షాలను టార్గెట్ చేసి దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణకు హాజరవ్వాలా లేదా అన్న అంశంపై న్యాయవాదులతో ఎమ్మెల్సీ కవిత చర్చలు జరిపారు. సుధీర్ఘ చర్చల తర్వాత ఈడీ విచారణకు హాజరవ్వాలని ఎమ్మెల్సీ కవిత నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఢిల్లీలోని కేసీఆర్ నివాసం నుంచి ఈడీ కార్యాలయానికి బయలుదేరారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈ నెల 20న హాజరవ్వాలంటూ ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ తో కలిసి ఆదివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎమ్మెల్సీ కవితను ఇప్పటికే సీబీఐ విచారించింది. ఆ తర్వాత మార్చి 11న ఢిల్లీలో ఈడీ ముందు విచారణకు కవిత హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు వెళ్లిన ఎమ్మెల్సీ కవిత రాత్రి 8.05 నిమిషాలకు తిరిగి వచ్చారు. ఇదే సమయంలో ఈడీ మార్చి 16న రావాలని నోటీసు ఇచ్చింది. కానీ ఆ రోజు ఆమె హాజరవలేదు. దీంతో ఈడీ 20వ తేదీన హాజరవ్వాలని కవితకు మరోసారి నోటీసులు పంపింది. ఈ క్రమంలో ఢిల్లీలోని సీఎం కేసీఆర్ అధికార నివాసం నుంచి కవిత తన భర్త అనిల్, సీనియర్ అడ్వకేట్ సోమా భరత్ కుమార్‌తో కలిసి ఈడీ కార్యాలయానికి బయల్దేరారు. కవితకు మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత వారందరికీ అభివాదం చేశారు. కవిత ఈడీ విచారణకు హాజరు కావడం ఇది రెండోసారి. ఈ నెల 11న కవిత తొలిసారి ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. మళ్లీ 16వ తేదీన విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులు జారీచేసింది. ఈడీ ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత గత గురువారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. ఈడీ ఈ నెల 7, 11 తేదీల్లో తనకు సమన్లు ఇచ్చిందని, మనీలాండరింగ్ నిరోధక చట్టం-2002లోని 50(2), 50(3) నిబంధనల మేరకు ఇచ్చిన నోటీసు అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వు జారీ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వికలాంగులు, మహిళలను ఇండ్ల వద్దే విచారించాలని, ఈడీ ఈ నిబంధనలను ఉల్లంఘిస్తున్నదని పేర్కొన్నారు. తనను కార్యాలయానికి పిలిచి ఈడీ విచారించటం చట్టవ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. తన ఇంటి దగ్గర ఈడీ విచారణ చేయటమో, లేకపోతే వీడియో కాన్ఫరెన్స్ విధానంలో దర్యాప్తు చేసేలా ఉత్తర్వులివ్వాలని కోరారు.



ఎమ్మెల్యే పేరుని చెడగొడుతున్న అనుచరులు...

గాజులరామారం సర్వే నంబర్ 342/1లో రెచ్చిపోతున్న సాయిబాబా

పదెకరాల ప్రభుత్వ భూమిని స్వాహా...

ఎమ్మార్వో సంజీవరావు సహకారంతోనే భారీ కుంబకోణం

విలువలేని జిల్లా కలెక్టర్ పర్యటన..?

జిల్లా కలెక్టర్, ఆర్డీవో పర్యటనలతో ఉత్తుత్తి కూల్చివేతలు

డమ్మీ రూముల కూల్చివేతలతో రిపోర్ట్ లు ఫైల్

ఎమ్మెల్యే అనుచరుడనే.. కాలాయాపన?

రెవెన్యూ కార్యాలయం మే నా ఇల్లు

ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆస్తులపై విచారణ జరపాలి...

# కబ్జాలో దూసుకుపోతున్న చిన్నబాబా?

## ఎమ్మెల్యే అనుచరుడనే.. కాలాయాపన?

కుత్బుల్లాపూర్, (గ్రామ దండోరా): మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం ఓ బంగారు బాతు గుడ్డులా మారింది. ఇక్కడ ఎవరైనా, ఎప్పుడైనా తమకు తోచినంత ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకోవచ్చంటున్నారు ఇక్కడి ప్రజలు దీనికి కావలిసిన క్వాలిఫికేషన్ మాత్రం ఎమ్మెల్యే అనుచరులైతే చాలా, అంతేనా ఇంకేమైనా కావాలా అంటే.. అదొక్కటి చాలు మిగతావన్నీ వాటంతట అవే వస్తాయంటున్నారు విషయం తెలిసినవారు. గాజులరామారం డివిజన్ లో చాలా వరకు ప్రభుత్వ భూములున్నాయి. ప్రధానంగా ఇక్కడి సర్వే నంబర్ 239, 329/1, 342, 342/1 లోని ప్రభుత్వ భూముల్లో గత పది సంవత్సరాలుగా ఆక్రమణలు జరుగుతున్నాయి. గతంలో ఎక్కడో ఒక చోట అరవై, ఎనభై గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి అందులో చిన్న చిన్న గదులు నిర్మాణం చేసుకుని కొందరు సొంత ఇండ్లు లేక, మరికొందరు వాటిని అమాయక ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుని వారి అవసరం తీర్చుకునేవారు. ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ము చేసుకున్న వారిపై కేసులు నమోదు చేసి అప్పటి రెవెన్యూ అధికారులు కబ్జాదారులను జైలుకు పంపేవారు. దీంతో ఎంతో కొంత భయంతో ఉండేవాడు. ప్రస్తుతం మాత్రం వీటన్నింటికీ భిన్నంగా వ్యవహరిస్తూ ఎకరాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ పట్టపగలే వాటిలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ రెవెన్యూ అధికారులకు సవాలుగా మారుతున్నారు. ఇంత జరుగుతున్నా కుత్బుల్లాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి మాత్రం ఎన్ని ఆక్రమణలు జరిగితే అంత దండుకోవచ్చనే ఆలోచనతో ఇక్కడి ఆక్రమణ ల విషయాలను కొద్ది రోజులు స్థానిక ఎమ్మార్వో కు తెలియకుండా కావలికారులైనటువంటి నాగరాజు, దేవ లను మచ్చిక చేసుకుని వారి ద్వారా భూకబ్జాదారులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని లక్షల రూపాయలు దండుకుని జేబులు నింపుకున్నాడంటూ స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సదరు భూకబ్జాల వ్యవహారాన్ని ఎమ్మార్వో సంజీవరావు దృష్టిలో పెట్టాడు. అప్పటి నుండి ఎమ్మార్వో సంజీవ రావు సైతం తన జేబు నింపుకోవటం మొదలు పెట్టాడు. కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయం సాక్షిగా మంతనాలు జరపటం, ఆ తర్వాత దగ్గరలో ఉన్న త్రీ స్టార్ హెూటల్ లో మకాం వేయటం, కాస్టీ మద్యం సేవించటం, అమ్మిన ప్లాట్ ల డబ్బుల లెక్క చూసుకోవటం, ఎవరెవరికి ఎంత రావాలో పంచుకుని అక్కడ నుండి ఎవరి దారిన వారు వెళ్ళిపోవటం అంతా ఒక పథకం ప్రకారం జరిగేలా ప్లాన్ చేసుకుంటారంటూ మండి పడుతున్నారు కొందరు సామాజిక కార్యకర్తలు. ఈ విషయం అంతా అటూ ఇటూ చేరి కొద్ది రోజులకు ఎమ్మెల్యే దృష్టికి రావటంతో ఇక్కడి కబ్జాదారులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద మందలించినట్టు సమాచారం. ఖాళీ ప్లాట్ లను అమ్మి, మళ్ళీ వాటినే వేరేవారికి ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటుండటంతో.. కొందరు బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లటంతో విషయమంతా చిట్లి, చిట్లి వానజల్లయినట్టుగా నియోజకవర్గమంతా తెలిసిపోయింది. అప్పటివరకు మాజీ ఎమ్మెల్యే వెనకాల తిరిగే ఇక్కడి కబ్జాదారుడు మద్దెల సాయిబాబా ప్రస్తుత ఎమ్మెల్యే కేపీ వివేకానంద సరసన చేరాడు. దీంతో తన భూకబ్జాలకు ఏమాత్రం ఆటంకం ఉండదని ఆలోచించిన సాయిబాబా మరింతగా రెచ్చిపోయి మూడు వందల ఇండ్ల నిర్మాణాలతో ఒక బస్తీనే ఏర్పాటు చేశాడు. ఇక్కడ జరుగుతున్న భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలన క్యాప్చర్ చేస్తూ ఎవరో ఓ వ్యక్తి డ్రోన్ ఎగురవేసి అందులో నిక్షిప్తం చేసి, వాటిని స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులకు పంపించాడు. అప్పటివరకు మాటలవరకే తెలిసిన వీరి కబ్జా భాగోతం స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపింది. ఒక సినిమా ను తలపిస్తున్న ఇక్కడి భూకబ్జాలు భాతరదేశంలోనే ఒక పెద్ద ఆర్థిక కుంభకోణంగా నిలిచిపోతుందంటున్నారు నిపుణులు. ఒక్కో ప్లాట్ పది లక్షల రూపాయలకు అమ్ముకున్నా సుమారు ముప్పై కోట్ల రూపాయల కుంభకోణం కళ్ళకు కట్టినట్టు కంపించినా తమకేమీ తెలియదన్నట్టు నామమాత్రపు కూల్చివేతలు చేస్తూ, ఫోటో షూట్లకు వచ్చినట్లుగా కూల్చివేతలు జరుపుతూ వాటిని పై అధికారులకు నివేదక పంపుతారు స్థానిక ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు. దీనికంతటికీ ప్రధాన కారణం ఇక్కడి కబ్జాదారుడు సాయిబాబా ఎమ్మెల్యే అనుచరుడు కావటమేనంటున్నారు ఇక్కడి జనం. తాజాగా కూల్చివేతలు జరిపిన ఎమ్మార్వో సంజీవ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఇక్కడ ఎవరు కబ్జాలు చేస్తున్నారో తెలియటం లేదు, కూల్చివేతలు జరిపిన వాటిలో ఎవరైనా పేదలుంటే వారిని గుర్తించి వారికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తామనటం పలు అనుమానాలకు తావిస్తుంది. కొన్ని వందల సంఖ్యలో ఇండ్లు నిర్మించి, బస్తీ మధ్యలో ఉన్న క్రషర్ మిషన్ కార్యాలయాన్ని చర్చిగా మార్చి లక్షలు దండుకున్న కబ్జాదారులు ఈ ఎమ్మార్వో కు తెలియదా, ఈ భూకబ్జాల తతంగాన్ని ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చిన వారిపై దారుణంగా కొందరు గూండాలను పెట్టి దాడులు చేపించిన సాయిబాబా గురించి తెలియదా అంటూ మండి పడుతున్నారు ఇక్కడి ప్రజలు. సర్వే నంబర్ 342, 342/1 లోని ప్రభుత్వ భూములను ఆక్రమించి ఎమ్మార్వో డ్రైవరు అకౌంటు లో పదహారు లక్షలు వేసుకున్నట్టు ఆరోపించిన ఎస్కే ఆబీద్ మాటలకు సదరు ఎమ్మార్వో ఏం సమాధానం చెబుతారంటూ ప్రశ్నిస్తున్నారు విషయం తెలిసినవారు. ఇంత జరుగుతున్నా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మాత్రం కబ్జాదారులకు అండగా నిలుస్తున్నాడానే ఆరోపణలు ఎదుర్కుంటున్నాడు. ప్రజల ఎమ్మెల్యే కాదు, కబ్జదారులకు మాత్రమే ఎమ్మెల్యే అంటూ గుసగుసలాడుతున్నారు ఇక్కడి ప్రజలు. దీంతో 'ఎమ్మెల్యే, ఎమ్మార్వో.. ఓ కబ్జాదారుడు' అంటూ 'అమ్మా, నాన్న.. ఓ తమిళ అమ్మాయి' సినిమా టైటిల్ ను గుర్తు చేసుకున్నారు స్థానిక ప్రజలు. దీంతో కైసర్ నగర్లోని రెండువందల గజాల స్థలంలో జీ ప్లస్ టూ ప్లస్ పెంట్ హౌస్ ను నిర్మించుకున్నాడు సాయిబాబ.





### భూకబ్జాలతో ఆదరణ కోల్పోతున్న ఎమ్మెల్యే వివేక్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్న కొందరు భూకబ్జాదారులు ఎమ్మెల్యే వివేక్ అనురులుగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మరికొంత మంది కబ్జాదారులు ఎమ్మెల్యే వివేక్ కు అనుచరులుగా మారారు. ఇప్పటికే ఈ భూకబ్జాలు వాటి వ్యవహారం నచ్చకపోవటంతో కొందరు కార్పొరేటర్లు ఎమ్మెల్యే వివేక్ ను వీడి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు కు మద్దతుగా ఉన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న నాలుగు డివిజన్లలో ఎమ్మెల్యే పై అసమ్మతి పెరిగిందని స్థానిక ప్రజలు అంటున్నారు. ప్రధానంగా గాజులరామారం డివిజన్లో ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్న బురగరాజు, సాయిబాబా, మసూద్, ఇబ్రాహీం, గౌస్ పాషా, రమేష్, మధు, వెంకటేశ్ లాంటివారికి స్థానిక ఎమ్మెల్యే అండదండలు దండుగా ఉన్నాయని నియోజకవర్గ ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని డివిజన్లలోని ప్రజలు కేపీ వివేకానంద ఈ భూకబ్జాలతో అందినకాడికి దండుకుంటున్నాడాని మండిపడుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి దేవుడెరుగు.. ప్రభుత్వ భూముల మాయం చేయటంలో మాత్రం ఎమ్మెల్యే చేతివాటం బాగానే ఉందంటూ చర్చించుకుంటున్నారు ఇక్కడి ఓటర్లు.





### ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆస్తులపై విచారణ జరపండి

కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడు కూల్చివేసి, భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సింది పోయి, కొన్ని వందల ఇండ్ల నిర్మాణం జరిగేవరకు కాలాయాపన చేస్తూ, ఒక్కో ప్లాట్ కు మూడు లక్షల రూపాయలు దండుకుంటున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నా వీరిపై ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు. భూకబ్జాదారులపై దృష్టి సారించిన ఎస్వోటీ పోలీసులు ఇప్పటికివరకు ఏ రకమైన నివేదిక తయారు చేశారంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు ఇక్కడి ప్రభుత్వ భూముల ఆక్రమణల పై వార్తలు ప్రచురించిన, కవరేజీ కి వెళ్ళిన కొందరు విలేకరులపై భూకబ్జాదారులు భౌతిక దాడులకు పాల్పడుతుంటే పోలీసులు సైతం చూసీ చూడనట్టు వ్యవహరించడం దేనికి సంకేతమంటూ పెదవి విరుస్తున్నారు కొందరు సామాజక కార్యకర్తలు. భూకబ్జాదారుల వద్ద ఒక్కో రూము నిర్మించుకోవటానికి మూడు లక్షల రూపాయల చొప్పున రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి, ఎమ్మార్వో సంజీవరావు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేసిన విషయం ఎందుకు సర్దుమనిగింది, ఎమ్మార్వో డ్రైవరు అకౌంటు లో భూకబ్జాదారుడు సాయిబాబా పదహారు లక్షల రూపాయలు జమచేశాడంటూ సోషల్ మీడియా / వీడియో సాక్షిగా ఎస్కే ఆబీద్ చేసిన ఆరోపనలకు ఎమ్మార్వో సంజీవ రావు ఏం సమాధానం చెబుతారు అంటూ ప్రశ్నిస్తున్నారు డివిజన్ ప్రజలు. దేవేందర్ నగర్ నుండి మొదలుకుని కైసర్ నగర్ వరకు ప్రభుత్వ భూమిలో వెలసిన కొన్ని వందల అక్రమ నిర్మాణాలకు తమ సహకారం లేదని ఎమ్మార్వో సంజీవరావు సమాధానం చెప్పగలరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూములు కాపాడలేని ఎమ్మార్వో ఉంటే ఎంత, లేకపోతే ఎంత.. వెంటనే తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ ప్రత్యేక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసి ఇలాంటి లంచగొండి అధికారుల చిట్టా చింపాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేశ్ రెడ్డి, ఎమ్మార్వో సంజీవరావు ఆస్తులపై ఏసీబీ దాడులు నిర్వహించి, వీరి అక్రమ సంపాదన వెలికితీయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## రక్తదాన శిబిరానికి విశేష స్పందన




**కూకట్ పల్లి, (గ్రామ దండోరా):** రక్తదానం చేసి బీద మధ్యతరగతి కుటుంబాలను కాపాడే బాధ్యత నేటి యువతపై ఆధారపడి ఉందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధార్థ కళాశాల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు అన్నారు సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించి ఎంతోమంది బీద మధ్యతరగతి ప్రజలకు రక్తాన్ని చేర్చుతున్నామని తెలిపారు. సిద్ధార్థ కళాశాల డిగ్రీ పీజీ ఉమెన్స్ మరియు మెన్స్ విద్యార్థులు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం రెడ్ క్రాస్ సొసైటీ వారి అనుబంధంతో చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మధుసూదన్ రావు, అరవింద్ రావు, ప్రిన్సిపాల్ పద్మప్రియ, చంద్రశేఖర్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.



## ఈదురుగాళ్లకు మొక్కజొన్నంత నేలపాలు ఓ మహిళా రైతు ఆవేదన

**వీణవంక,(గ్రామ దండోరా న్యూస్):** వీణవంక మండలంలోని మామిడాల పల్లి గ్రామంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వడగండ్ల వాన కు ఈదురుగాళ్లకు తనకున్న భూమిలో మొక్కజొన్న వేయగా మొత్తము నేలమట్టం అయినది అని అడిచర్ల శంకరమ్మ అనే మహిళ రైతు తన ఆవేదనను చెప్పుతూ నేను లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి పంట వేస్తే మొత్తము నేలమట్టం అయిందని పంట వస్తే ఇల్లు కట్టుకుందామని సరికి దేవుడు ఇలా చేసిండని నా ఇద్దరు కొడుకులు నేను కష్టపడిన పెట్టుబడి కూడా రాకుండా అయిందని ఏ విధంగానైనా నన్ను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది ఈ కార్యక్రమంలో నాయకులు బండ కిషన్ రెడ్డిమూల పుల్లారెడ్డి రైతులు జీలకుంట రవీందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి సమ్మిరెడ్డి బాపిరెడ్డి రాజయ్య సమ్మయ్య పాల్గొన్నారు



## ఉగాది కర్ణాటక భక్తులకి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం"

**శ్రీశైల,(గ్రామ దండోరా):** శ్రీశైల మహా క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఉగాది కర్ణాటక భక్తులకి, ఓం శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవి ఆశ్రమ ప్రాంగణంలో ఆశ్రమ కమిటీ, లిశివోహం టెంపుల్ ట్రస్ట్లి ఆధ్వర్యంలో ఉగాది కర్ణాటక భక్తులకి అన్నదాన కార్యక్రమంఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా లికర్ణాటక భక్తులకు సేద తీర్చుకొనుటకు పలు ఏర్పాట్లు చేయడం జరిగింది. లి ఘనవైభవంగా అన్నదాన కార్యక్రమం, స్వామి అమ్మవార్ల భక్తుల సేవలో, సద్గురు సనారీ విశ్వేశ్వర స్వామి అన్నపూర్ణాదేవి ఆశ్రమ భక్తులు తిరుపతి నాయన రమణమ్మ అమ్మ అడుగుజాడల్లో వారి ఆశీస్సుల మేరకు ఈ కార్యక్రమం ని నిర్వహించినట్లు శివోహం టెంపుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేయడం జరిగింది.




## ఆయుష్ న్యూట్రిషన్ కిట్లు అందజేసిన ఎంపీపీ రేఖ కాలిక

**మణుగూరు,గ్రామ దండోరా:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎంపీపీ రేగా కాళిక అన్నారు. సోమవారం భట్టుపల్లి కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆయుష్ న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ విద్యార్థుల అనారోగ్య సమస్యలను దూరం చేసి జ్ఞాపక,రోగనిరోధక శక్తిని పెంచడానికి,మానసిక ఒత్తిడిని దూరం చేయడమే లక్ష్యంగా ఔషధ కిట్లు పంపిణీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా,కుమారస్వామి, శ్రీనివాసరావు, నగేష్, సర్పంచ్ తోలెం నాగేష్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

## అన్నమయ్యపురంలో ముగిసిన 520 అన్నమయ్య ఆరాధనోత్సవాలు...

**హైదరాబాద్,(గ్రామ దండోరా):** 520 వ అన్నమాచార్య వర్ధంతి సందర్భంగా అన్నమాచార్య భావనా వాహిని లో 3 వ రోజు కార్యక్రమంలో భాగంగా సోమవారం మార్చి20 వ తయారీఖున అన్నమాచార్య భావనా వాహిని శిష్యబృందంచే "సంకీర్తనా సుమం" పేరుతో అన్నమాచార్య సంకీర్తనా కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. తోలుతగా చిరంజీవి నారాయణి"శ్రీ నందకాయ విద్మహే" అన్నమ గాయత్రి మంత్రం తో ప్రారంభించింది. తరువాత చిరంజీవి ఆశ్రిత "తగున్నయా హరి నీకు', కుమారి సాహితీ "వాడల వాడల వెంట వాడెవో వాడెవో", రన్విత, చైత్ర, అఖిల్, మార్తి విజయ లక్ష్మి, శశి కళా, మానసా, అభిరామ్, మానస పటేల్ కలసి తాళ్ళపాక అన్నమాచార్య, ఈ రూపమై ఉన్నాడు, వందేహం గురుదేవం, తగునయ్య హరి, వాడల వాడల వెంట, కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు, ఆది పురుషా, సిరుత నవ్వుల వాడే సిన్నెక, ఇంత చక్కని పెండ్లి కొడుకు మొదలగు సంకీర్తనలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. పద్మశ్రీ డా. శోభారాజు కార్యక్రమం ఉద్దేశించి "వాడల వాడల వెంట" అనే కీర్తన వివరిస్తూ "అన్నమాచార్య భగవంతుని వివిధ గుణాలను విశేష చీరలుగా వాడ వాడ తిరిగి నేత బేహారిగా వర్ణించారు" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి వాయిద్య సహకారం కీబోర్డ్ రాజేశ్వరరావు , తబలా బీ. వీ. రమణమూర్తి అందించారు. అనంతరం హారతి,తీర్థ ప్రసాదాల వితరణ తో కార్యక్రమం ముగిసింది.

# జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ ప్రతినిధి బృందం..

### అకాల వర్షాలు వడగళ్ల వానలతో జిల్లా రైతాంగానికి తీవ్రంగా నష్టం జరిగితే రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, లిక్కర్ క్వీన్ అవినీతి విచారణ వ్యవహారంపై ధర్నాలు చేయడం చాల దురదృష్టకరం పొన్నం ప్రభాకర్



**గ్రామ దండోరా కరీంనగర్ టౌన్:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణా బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ జాతీయ విపత్తు కింద కేంద్రం నుండి పైసా తీసుకువచ్చింది లేదు. పొన్నం ప్రభాకర్ నేడు 20/03 – ఇటీవల కురిసిన అకాల వర్షాలు వడగళ్ల వానలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ నేడు మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి నాయకులు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మేనేని రోహిత్ రావు మరియు ఇతర నాయకులతో కూడిన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజా వాణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలు వడగళ్ల వానలతో జిల్లా రైతాంగానికి తీవ్రంగా నష్టం జరిగింది, పలు ప్రాంతాల్లో వరి పంట దెబ్బతినడం, మామిడి పూత, కాయలు రాలిపోవడం, పత్తి, మొక్కజొన్న, కూరగాయల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయి విలపిస్తున్నారని,ఆ నష్టాన్ని వెంటనే అంచనా వేయడానికి నష్టం వాటిల్లిన ప్రాంతాలను సందర్శించి, జరిగిన నష్టం పై నివేదిక రూపొందించి ఆ నివేదికను ముఖ్యమంత్రి గారికి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని తద్వారా జరిగిన నష్టానికి పరిహారం అందించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నామని, జరిగిన నష్టం పై రూపొందించిన నివేదికను మాకు అందజేస్తే కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ పక్షాన ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ గారికి అందజేసిన లేఖ ద్వారా కోరడం జరిగింది. అనంతరం చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వళ్ళ సంబవించిన ఇంత పెద్ద విపత్తు వళ్ళ నష్టపోయిన లక్షల మంది రైతుల గోడును పట్టించుకొంకుండా, వారిని ఆదుకోకుండా, నష్టపాలిత ప్రాంతాలను సందర్శించి వారికి మనోధైర్యం కలిగించకుండా రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, ప్రభుత్వంలోని ఇతర మంత్రులు తమ నాయకురాలు లిక్కర్ క్వీన్ అవినీతి విచారణ వ్యవహారంపై ప్రెస్ కాన్ఫరెన్సులు, ధర్నాలు చేయడం చాల దురదృష్టకరం, ప్రజా సమస్యలు పట్టలేని ఈ మంత్రులు ప్రజాప్రతినిదులా లేక దున్నపోతులా అని ప్రశ్నిస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు తుపాను సంభవిస్తే కోరుట్ల ప్రాంతంలో నష్టం జరిగిన ప్రాంతాలను సందర్శించి నష్ట పరిహారం అందజేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ఈ అకాల వర్షాలు,వడగండ్ల వానలతో పంజాబ్, ఉత్తర ప్రదేశ్, తదితర రాష్ట్రాలలో రైతాంగం తీవ్రంగా నష్టపోయి ఉంటే ఆ రాష్ట్రాలలో జాతీయ విపత్తు కింద పరిగణించి ఆదుకుంటుంటే, నష్టపోయిన ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకుంటామని పరిహారం అందజేస్తామని ప్రకటించకుండా సులభ్ కాంప్లెక్స్ పైసలు మావని, చౌకధరల దుకాణాల వద్ద నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని పరస్పర విమర్శలు చేసుకుంటున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఇక్కడి స్తానిక పార్లమెంట్ సభ్యుడు, తెలంగాణా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కేవలం అధికారంలోకి రావాలని, మతతత్వ విద్వేషాలు రెచ్చకొట్టే విధంగా మాట్లాడుతూ కేంద్రం నుండి పైసా తీసుకువచ్చేది లేదు, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పందింప చేసేది లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఈ విధమైన కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ, అకాల వర్షాలు,వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోకపోతే రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురం రాజేశం, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ముద్దం తిరుపతి , ముద్దసాని రంగన్న, మహేశ్వర్ రెడ్డి, కొట్టే అశోక్, పెరుమాండ్ల గంగయ్య, రాజి రెడ్డి, దన్న సింగ్, సలీమోద్దిన్, పోరండ్ల రమేష్, పూదరి శివ, ముక్క భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర సర్కార్..

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపి కృష్ణ



**గ్రామ దండోరా సిద్దిపేట జిల్లా బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో టీ ఎస్ పీ యస్ సి ప్రశ్న పత్రం లీకేజీ చేసి 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్ మీదకు తెచ్చి బలి చేసిన టీ ఎస్ పీ యస్సి ఛైర్మెనూ మరియు లీకేజీ చేసిన వ్యక్తినీ వెంటెనే సస్పెండ్ చెయ్యాలి అని టీ ఎస్ పీ యస్ సి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపి కృష్ణ.డిమాండ్ చేశారు.రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ సేన రెడ్డి పిలుపు మేరకు నేడు సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో డి ర్ ఓ కి మేమోరాండం ఇవ్వటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర లో ప్రశ్న పత్రము లీకేజీ చేసి నిరుద్యోగుల ఆత్మహత్య లకు కారకులైన నిందితుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.గతంలో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ఇలాంటి సంఘటనలు జరిగిన కూడా మళ్లీ అదే తప్పు చేస్తూ నిరుద్యోగుల ప్రణాలతో చెలగాటం అడుతున్నారు.ఏడు ఏ ళ్ళుగా ఎదురుచూపుల తరువాత నోటిఫికేషన్ పడ్డాయి.కష్ట పడితే సర్కార్ కొలువు వస్తుంది అని అసపడ్డారు.ప్రవేట్ ఉద్యోగుల ను వదులుకొని..మరి కొందరు వారు చేస్తున్న పనులను మానుకొని నిద్రాహారాలు మని.అప్పులు చేసి పుస్తకాలు కొని.కోచింగ్ ఫీజు కట్టి చదివారు.కానీ ఇప్పుడు చెయ్యని తప్పుకు శిక్ష అనుభవిస్తున్నారు.ఇన్నాళ్లు పడ్డ కష్టమంత బూడిదలో పోసిన పన్నీరు అయింది.ప్రభుత్వ నిర్లక్ష్యంతో. అసమర్ధ త కారణంగా పేపర్ల లీక్ అయ్యాయి.కాబట్టి ఈ పేపర్ దిల్ వెనుకాల ఇంకెవరువారు ఉన్నారో తెలుసుకొని ఎంత పేద వారుఐన వదిలి పెట్టకూడదు అని యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నాము.ఈ విషయం పై సిట్టింగ్ జడ్జీ తో విచారణ జరిపించాలని యూత్ కాంగ్రెస్ తరపున కోరుతున్నాము.నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి బాబేస్.యన్ యస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిలు శివ కుమార్.వంశీ. నాగనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ కృష్ణ. చిన్న కోడూరు మండల అధ్యక్షుడు జయంత్..చిన్నకోడూర్ బి సి సెల్ నాయకులు అర్జున్.అంజి.యూత్ కాంగ్రెస్ పుల్లూరు కో ఆర్డినెటర్ అనిల్.ఇరుషద్. రాజు.తదితరులు పాల్గొన్నారు...



## శివరామిత్ర మండ ఆధ్వర్యంలో పెద్దు సూర్యనారాయణ రావు కు ఘన నివాళి

**కుత్బుల్లాపూర్:(గ్రామ దండోరా):** ప్రముఖ వ్యాపారవెత్త పెద్దు సూర్యనారాయణ రావు పదోవ వర్ధంతి సందర్భంగా శివరాం మిత్రమండలి ఆధ్వర్యంలో గాజులరామారం లోని ద్వారకామాయి సేవా సమితి లో పెద్దు సూర్యనారాయణ రావు కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి అనాధ పిల్లలకు బుక్స్ పెన్నులు చాక్లెట్లు అందించారు. అనంతరం ఆయనకు ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారావేత్త పెద్దు సూర్యనారాయణ రావు 10వ వర్ధంతి సందర్భంగా అనాధ పిల్లలకు బుక్స్, చాక్లెట్స్ పంపిణి చేయడం జరిగింది అన్నారు. ఆయన ఎప్పుడు పేద ప్రజలకు ఏదైనా చెయ్యాలని ఒక సంస్థ ఏర్పాటు చేయాలని చెప్పేవారు. ఆయన ఆశయాన్ని మేము నెరవేర్చడానికి కృషి చేస్తున్నం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దుసూర్య కుమార్ రావు కుమారుడు కళ్యాణ్, కోడలు డాక్టర్ సుజనా, మనవడు, శివ మిత్రమండలి అధ్యక్షులు గుంటుపల్లి వంశీకృష్ణ, కోటపాటి రమేష్, అక్కినేని నాగేశ్వరరావు, శేఖర్ నాయుడు, నిజాంపేట యాదవ సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, ద్వారకా మై సేవా సమితి ఫౌండర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాజ్యాంగబద్ధ సంస్థ, అందులో ప్రభుత్వ ప్రమేయం ఉండదు మంత్రి గంగుల కమలాకర్



**గ్రామ దండోరా కరీంనగర్ టౌన్:** ప్రతిపక్షాలకు సోయి లేక ముందే 12న విషయం తెలియగానే సిట్ ఏర్పాటు చేసి నిందితుల్ని అరెస్ట్ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్లో ఒకరిపై ఒకరికి పోటీగా పాదయాత్రలు భట్టి పాదయాత్ర కన్నా రేవంత్ రెడ్డి పాదయాత్ర హైలెట్ కావడానికే అసంబద్ధ ఆరోపణలు రేవంత్, సంజయ్ ప్రజల్లో భయాందోళనలు కలిగించి వారి భవిష్యత్ నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారు ప్రజలు ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితి లేదు2017లో యూపీఎస్సీ ఎగ్జామ్ కేసులో జాయ్సా జాయ్ అనే ఆమెను హైదరాబాద్లోనే అరెస్ట్ చేసారు. మరి అప్పుడు మోడీ ఎందుకు బాధ్యత తీసుకోలేదు గుజరాత్, కర్నాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లీకులు, ఉద్యోగాలు అమ్ముకోవడం సర్వసాదరణం బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కోకొల్లలుగా పేపర్ లీకేజీలు, ఉద్యోగాల అమ్మకాలు గంగుల స్కాంలకు పెట్టింది పేరే కాంగ్రెస్ మంత్రి గంగుల కమలాకర్ రోశయ్య హయాంలో ఎపీపీఎస్సీ సభ్యున్ని అరెస్ట్ చేస్తే నాటి మంత్రులు రాజీనామా చేసిందా బొంబాయి, బీవండి వలసల్ని తెలంగాణలో మళ్లీ తేవడానికా కాంగ్రెస్ ప్రయత్నాలు గంగుల 37వేల ఉద్యోగాల్లో ఎక్కడా చిన్న ఆరోఫణలు లేవు ఇద్దరు వ్యక్తులు తప్పుచేస్తే తక్షణమే అరెస్ట్ చేసాంఇద్దరు వ్యక్తుల తప్పుకు కేటీఆర్ గారి పేషీకి ఏం సంబందంతిరుపతి బీసీ బిడ్డ అతన్ని కావాలని రేవంత్ రెడ్డి లాగుతున్నారు బీసీలను అణచడమే రేవంత్ నైజం తప్పు చేసిన వారు ఎంతటివారైనా శిక్షించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది గంగులపారదర్శకంగా తక్షణమే చర్యలు తీసుకొని సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం గంగుల కమలాకార్ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశంతో తెలంగాణ యువతకు ఎలాంటి అన్యాయం జరగకూడదనే మంత్రి కేటీఆర్ నిన్న భరోసా నిచ్చారన్నారు మంత్రి గంగుల కమలాకర్. ఈరోజు తెలంగాణ భవన్లో మిడియాతో మాట్లాడారు. రాజ్యాంగబద్ధ సంస్థల్లో ప్రభుత్వాల ప్రమేయం ఉండదని ఈవిషయం తెలసీ తెలంగాణ యువతను తప్పుదోవ పట్టించేవిదంగా ప్రభుత్వంపై బట్టకాల్చి మీదేసి, బురద జల్లేవిదంగా ప్రతిపక్షాలు టీఎస్పీఎస్సీ అంశంలో ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అసలు లీకేజీ జరిగిందనే సమాచారం ప్రతిపక్షాలకు, పత్రికల కన్నా ముందే ప్రభుత్వానికి అందగానే మార్చి 12నే సిట్ వేసి విచారణ ప్రారంభించామని, అదేరోజు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసామన్నారు. ఈసోయి లేకుండా ప్రతిపక్షాలు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. తెలంగాణ కాంగ్రెస్లో పోటీ పాదయాత్రలు నడుస్తున్నాయని, ఇందులో బట్టి పాదయాత్ర కనుమరుగు కావడానికి కేటీఆర్ పై ఆయన పేషీపై ఇష్టానుసారం ఆదారం లేని ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలవాలని రేవంత్ ప్రయత్నిస్తున్నాడన్నారు. బీసీ బిడ్డెన కేటీఆర్ పీఏ తిరుపతి పై రేవంత్ చేసే ఆరోపణలు మానుకోవాలని, ఈ అసంబద్ధ ఆరోపణల్ని ఎవరూ నమ్మొద్దని చెప్పారు, అసలు నిందితుడు రాజశేఖర్ రెడ్డికి మాకు ఏం సంబందమని ప్రశ్నించారు మంత్రి గంగుల కమలాకర్, స్కాం అని కుంభకోణం అని ప్రతిపక్షాలు ప్రజలను, నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నాయని,కానీ ఇది ఇద్దరు వ్యక్తులు చేసిన దుశ్చర్య అన్నారు మంత్రి గంగుల.నాడు రోశయ్య హయాంలో ఎపీపీఎస్సీ స్కాంలో నాటి సభ్యుడు రిపుంజయ్ రెడ్డిని అరెస్ట్ చేసినపుడు నాటి ఐటీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య రాజీనామా చేసారా.ముఖ్యమంత్రి రాజీనామా చేసారా అని ప్రశ్నించారు, అలాగే 2010లో యూపీఎస్సీ అవకతవకలకు సంబందించి జాయ్స జాయ్ని అరెస్ట్ చేస్తే ప్రధాని రాజీనామా చేసారా అని ప్రశ్నించారు. దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రోజుకో పేపర్ లీకేజీ, పూటకో ఉద్యోగ కుంభకోణాలు జరుగుతున్న విషయం ప్రజలకు తెలుసన్నారు మంత్రి గంగుల ఈ సమావేశంలో మంత్రితో పాటు ఎమ్మెల్సీలు భానూప్రసాద్, ఎల్.రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం

### సేకరణకు ఎఫ్.సి.ఐ సంపూర్ణ సహకారం అందిందిసీఎంఆర్చాలి దేశానికి అన్నం పెట్టే తెలంగాణను ప్రోత్సహించాలి మంత్రి గంగుల

**గ్రామ దండోరా కరీంనగర్ టౌన్:** తెలంగాణ ఏర్పాటు నుండి 672 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతులకు 1.21 కోట్ల కోట్లను అందించాంముఖ్యమంత్రి కేసీఆర్ రైతు అనుకూల విధానాలతోనే దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ మంత్రి గంగుల..యాసంగి ధాన్యం సేకరణలో భారత్ లో నెం1 తెలంగాణఅవసరమైన కొనుగోలు కేంద్రాల గుర్తింపు, జియోటాగింగ్, ట్రాన్స్ పోర్టు, మిల్లర్ల అనుసందానం గన్నీలు, ప్యాడీక్లీనర్లు, మాయిశ్చర్ మిషన్లు, టార్పాలిన్లపై సమగ్ర ప్రణాళికరైతులు ఖచ్చితమైన ఎఫ్.ఏ.క్యూ ధాన్యం ఇచ్చేలా అన్ని వసతులుసంపూర్ణ వివరాలతో ముఖ్యమంత్రికి నివేదికసివిల్ సప్లైస్ ఐవీఆర్ఎస్ నెంబర్ 79975 12345 ప్రారంభం యాసంగి ధాన్యం సేకరణ యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై అడిషనల్ కలెక్టర్లు, డీసీఎస్వోలు, డీఎంలు, ఎఫ్.సి.ఐ ఉన్నతాధికారులతో మంత్రి గంగుల కమలాకర్ ఉన్నత స్థాయి సమీక్ష సీఎం కేసీఆర్ దార్శనికతతో దేశానికి అన్నపూర్ణగా తెలంగాణను మలిచి రాష్ట్ర ఏర్పాటు నుండి ఇప్పటివరకూ రైతాంగానికి 1 కోటి 21 లక్షల కోట్లను ధాన్యం సేకరణ ద్వారా అందజేసామన్నారు, యాసంగి ధాన్యం సేకరణలో దేశంలోనే నెం1గా




ఉన్నామన్నారు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్. ఈరోజు అన్ని జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, ఎఫ్.సి.ఐ ఉన్నతాధికారులు, కంటైనర్ కార్పోరేషన్ ఈడి, పౌరసరఫరాల డీసీఎస్వోలు, డీఏంలతో ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ క్రుషితో, రైతుబంధు, 24గంటల ఉచిత కరెంటు, ఎంఎస్పీతో ధాన్యం సేకరణ తదితర రైతు అనుకూల విధానాలతో దేశంలోనే యాసంగి ధాన్యం సేకరణలో మొదటిస్థాయిలో నిలిచామని, అదే స్పూర్తిని కొనసాగిస్తూ రాబోయే యాసంగి ధాన్యం సేకరణకు సమాయాత్తమవ్వాలని అధికారులకు సూచించారు, కరోనా వంటి సంక్షోభంలోనూ 92 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు క్రుషి చేసిన అధికారులకు అభినందనలు తెలుపుతూనే విధుల్లో అలసత్వం ప్రదర్శించినా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటా మని అన్నారు మంత్రి గంగుల కమలాకర్. కొనుగోలు కేంద్రాల గుర్తింపు, జియోటాగింగ్, ట్రాన్స్ పోర్టు, మిల్లర్ల అనుసందానం, గన్నీలు, ప్యాడీక్లీనర్లు, మాయిశ్చర్ మిషన్లు, టార్పాలిన్లు తదితర అన్ని వనరులను సంపూర్ణంగా సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు మంత్రి గంగుల కమలాకర్కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్.సి.ఐ ఉన్నతాధికారులతో సీఎంఆర్ అందించడానికి సంపూర్ణంగా సిద్దంగా ఉన్నామని తెలిపిన మంత్రి, గోడౌన్ స్పేస్ తో పాటు, ర్యాక్ మూమెంట్లు, మిల్లుల టాగింగ్, రిసివింగ్ గోడౌన్స్ లో అక్సెప్టెన్సీ మిషన్లను పెంచడం, హమాలీల కొరత లేకుండా చూడడం వంటి చర్యల్ని తీసుకొని ప్రతీరోజు అత్యదికంగా ఎసీకేలు తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయం తక్కువ ఉన్నందున ఈ సమస్యల పరిష్కారం వీలుకాకపోతే వీటిని స్థానిక ఎఫ్.సి.ఐ అధికారులు ఎఫ్.సి.ఐ ఉన్నతాధికారుల ద్రుష్టికి తీసుకెల్లి సీఎంఆర్ గడువు పెంపుకోసం అభ్యర్థించాలన్నారు మంత్రి గంగుల కమలాకర్. కంటైనర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతోనూ గన్నీల తరలింపుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉన్నతాధికారులతో అన్ని అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించిన మంత్రి గంగుల, అకాల వర్షాలకు అనుగుణంగా కొనుగోలు ఏర్పాట్లు చేసేలా సమగ్ర యాక్షన్ ప్లాన్ని రూపొందించి ముఖ్యమంత్రి ఆమోదానికి పంపుతామని సూచించారు. సివల్ సప్లైస్ శాఖకు సంబందించిన సేవల్ని పౌరులకు మరింత చేరువ చేసేందుకు ఐవీఆర్ఎస్ నెంబర్ 799712345ను మంత్రి గంగుల ప్రారంభించారు, వీటి ద్వారా కొత్త ఎఫ్.ఎస్.సి కార్డుల సమస్యలు, పోర్టబులిటీ వీలు కలుగుతుంది. ఈ అప్లికేషన్ రూపకల్పనలో క్రుషి చేసిన ఎన్.ఐ.సి ఉద్యోగులను అభినందించి మెరిట్ సర్టిఫికెట్లను మంత్రి గంగుల కమలాకర్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్తో పాటు పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌరసరఫరాల కమిషనర్ వి. అనిల్ కుమార్, ఎఫ్.సి.ఐ డీజీఎం కిరణ్ కుమార్, కంక్వేర్ ఈడీ జి.ఆర్. శేషగిరి రావ్, అన్ని జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, పౌరసరఫరాల జీఎంలు, డిసీఎస్వోలు, డీఎంలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం

**గ్రామ దండోరా, కొండపాక:** క్వశ్చన్ పేపర్ లీకేజీలు చేస్తూ ప్రభుత్వం అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పేపర్ లీకేజీ వ్యవహారంపై లింగారావు ఆధ్వర్యంలో వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద సీఎం కెసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే ఇంటింటికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని.. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాల ప్రశ్నపత్రాలు అమ్ముతున్నారని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. టీఎస్?పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ వలన వేలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని వారి బతుకులు సర్వనాశనం అయ్యాయని తెలిపారు. అప్పులు చేసి కష్టపడి చదువుకున్న పిల్లల జీవితాలపై ఈ ఘటన తీవ్ర ప్రభావం చూపుతుందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ స్కీముల ప్రభుత్వం కాదనీ... స్కాం ల ప్రభుత్వమని.. ఢిల్లీ లో లిక్కర్ స్కాం చేస్తూ ప్రజల జీవితాలను, తెలంగాణలో పరీక్ష పత్రాల లీకేజీ చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని తెలిపారు. విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ దళ్ అధ్యక్షుడు ప్రతాప్ చందర్, ఉప సర్పంచ్ నర్సింగరావు, సీనియర్ నాయకులు, వెంకట్ గౌడ్, మంగలి శ్రీను, ధర్మరాజు, నారాయణ, బాలమల్లు, మండల యువ నాయకులు, బ్రహ్మం, సిద్ధులు, దర్గా శేఖర్, భాను, మహేష్ ,ప్రభాస్, కనకయ్య,కనకయ్య, ఐలయ్య,కనకయ్య,సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల బతుకులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం



**గ్రామ దండోరా, కుకునూర్ పల్లి:** పేపర్ లీక్ చేసి విద్యార్థుల బతుకులతో చెలగాటమాడుతున్న వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కుకునూర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. టీఎస్?పీఎస్సీ నిర్వహించిన ఏఈ ప్రశ్నపత్రం లీకేజీ కావడం పై టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సిద్ధిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుకునూర్ పల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి కెటీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వీరుపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. టీఎస్?పీఎస్సీ నిర్వహించిన ఏఈ ప్రశ్న పత్రం లీక్ కావడం చాలా భాధాకరమని అన్నారు. దీనివల్ల నిరుద్యోగులు మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఎస్?పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని తొలగించకుండా సీఎం కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ రోజుకో మలుపు తిరుగుతూ... 30 లక్షల మంది తెలంగాణ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. పేపర్ లీకేజీ భాద్యులను తెలంగాణ ప్రభుత్వం శాశ్వతంగా ఉద్యోగాల నుండి తొలగించాలన్నారు. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డమైన రవీందర్, నంగి కనకయ్య, బూరుగు యాదగిరి, జాలా రత్నష్, స్వామి, శివ లింగు సత్యం, రవి, నరేష్, శేఖర్, శ్రీను, మహేష్, అంజి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవ్ టెంపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు






**హైదరాబాద్:(గ్రామ దండోరా):** దేవేందర్ నగర్ కాలనీ శివాలయంలో "నిత్య సత్యం గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్" సేవ్ టెంపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో "బాల సంస్కార్ " విద్యార్థిని విద్యార్థుల చేత " ఉగాది సంబరాలు సాంస్కృతిక కార్యక్రమాలు" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎఫ్ఐ చైర్మన్ డాక్టర్ కమలాకర్ శర్మ మరియు గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ సేవ్ టెంపుల్ ఆర్గనైజేషన్ జిహెచ్ హెచ్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ లక్ష్మీ నివాస్ లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఉగాది పండుగనే మన నూతన సంవత్సరంగా భావించి, మరియు రైతులకు, ప్రజలకు ఉగాది పచ్చడి షడ్రుచుల యొక్క విలువలను, జీవితంలో జరిగే కష్టసుఖాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధైర్యాన్ని ఉగాది నామ సంవత్సరం అందించాలని ఉగాది సంబరాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు, సమాజం పట్ల బాధ్యతను, మహిళలను గౌరవించే విధంగా, సమసమాజ స్థాపనలో, నేటి విద్యార్థులు రేపటి భావితరాలకు, అభివృద్ధి దిశగా, మరియు భావితరంలో మన సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించే విధంగా విద్యార్థులను తయారు చేయవలసిందిగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి శిరీష, జటావత్ స్వప్న, చీర్ల గౌరి, విద్యార్థిని విద్యార్థులు, కీర్తన, మనోజ్, అశ్విత, జీవన్, నిఖిత, సౌమ్య, సాయి గోపాలకృష్ణ, శ్రీ విద్యాలయ మోడల్ స్కూల్, రవిరాల, తుక్కుగూడ, దేవేందర్ నగర్, రంగనాయకుల కాలనీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఇంటి కరెంటుకు పైసలతో పని, లేదంటే కదలని పని

**ఏ కరెంటు అధికారుల కక్కుర్తి పనులు ఏ**

**పేదోడి ఇంటి కరెంటుకు పైసలతో పని లేదంటే కదలని పని.**

**అడిగితే నిబంధనలు- అడగకపోతే బంధువులు.**

**మనోడికి 300 మీటర్లు పేదోడికి 30 మీటర్లు.**

**మామూళ్ల మత్తులో అధికారులు- విద్యుత్ శాఖ అవినీతితో పరేషాన్.**



**మణుగూరు,గ్రామ దండోరా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు ప్రవర్తిస్తున్న తీరును చూసి ప్రజలు విస్తు పోతున్నారు. కొత్త మీటరుకు దరఖాస్తు చేసుకున్న తర్వాత వినియోగదారుల కష్టాలు మొదలయ్యాయని చెప్పవచ్చు .ఎందుకంటే కొత్త కలెక్షన్ల మంజూరులో విద్యుత్ శాఖ అధికారుల చేతివాటం ప్రజలను బెంబేలెత్తిస్తుంది బడా బాబులకు ఒక న్యాయం పేదోడికి ఒక న్యాయం అన్నట్లుగా మారింది. ఇంతగా ప్రజల్లో ఆరోపణలు వినిపిస్తున్న కూడా అధికారులు తమ జాగ్రత్తల్లో నడుచుకుంటూ తాత్కాలిక ఉద్యోగులను మధ్యవర్తులుగా ఏర్పరచుకుంటున్నారనేది బహిరంగ రహస్యం. అనుకున్న బేరం కుదిరితే తమ వైపు వ్యవహారం బెడిసి కొడితే తాత్కాలిక ఉద్యోగుల వైపు నెడుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ ఆటలు కొనసాగించుకుంటున్నారు. కమలాపురం, ఉడతానేని గుంపు, కట్టుమల్లారం, కేసీఆర్ నగర్ తదితర గ్రామాల్లో పరిస్థితి గమనిస్తే నిబంధనలు తుంగలో తొక్కి సర్వీస్ వైర్లను అందినంత దూరానికి ఇస్తున్నారని, అడిగినంత అందించకపోతే నాన్న యాతనలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. త్రీఫేజ్ విద్యుత్ మీటర్ కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.18వేల నుండి రూ.20వేల వరకు చెల్లించాల్సి ఉండగా 40వేల నుండి రూ.50వేల వరకు వసూలు చేసినట్టుగా ఆరోపణ వినిపిస్తున్నాయి. పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల అవినీతిపై పత్రికల్లో కథనాలు రావడంతో తాము చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు తామెవ్వరి వద్ద మీటర్ల కోసం డబ్బులు వసూలు చేయలేదని వారికి వారే సమర్థించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఏ అధికారి కూడా అవినీతి, అక్రమాలపై కన్నేసి అరికట్టే చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. ఇంటి యజమానుల నుండి డిమాండ్ చేసి వసూలు చేస్తున్న సొమ్ముతో మీటర్లు బిగిస్తూ సదరు సిబ్బందితో పాటు లైన్మెన్ స్థాయి అధికారులు పండుగ చేసుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పేదోడికి న్యాయం జరిగే విధంగా లంచాల మత్తులో ఉన్న అధికారులను విచారణ జరిపించి తమకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# లీకేజీ పై రేవంత్ రెడ్డి, బండి సంజయ్ చౌకబారు ఆరోపణలు

**అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు కరీంనగర్ మేయర్ పేపర్వై.సునీల్ రావు. గ్రామ దండోరా కరీంనగర్ టౌన్..**



నగరంలో బిఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు మేయర్ సునీల్ రావు. టీ ఎస్ పి ఎస్ స్వతంత్ర సంస్థ. పేపర్ లీకేజ్ కు మంత్రి కేటీఆర్ కు సంబంధమే లేదన్నారు. నిరుద్యోగ యువతకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగాఉంటుందన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో జరిగిన పేపర్ లీకేజీ లో అక్కడి ముఖ్యమంత్రులు, మంత్రులు రాజీనామాలు చేశారా అని ప్రశ్నించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రతి పేపర్ లీకేజీలో బిజెపి ప్రమేయం ఉందని అన్నారు. బిజెపి స్వార్థ రాజకీయాల కోసమే కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. బండి సంజయ్ పిచ్చి విమర్శలు చేస్తూదిక్కుమాలిన శవ రాజకీయాలకు పడుతున్నారని పేర్కొన్నారు. ఒకే మండలంలో వంద మందికి ర్యాంకులు వచ్చాయంటూ రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలకు కట్టుబడి నిరూపించాలని.. లేనియెడల రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి ఎంపీపీ రేగా కాళికా

**విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి**

**పదివ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ:ఎంపీపీ రేగా కాళిక**

**మణుగూరు,గ్రామ దండోరా:** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పరీక్షల్లో ప్రతిభ కనపరచలని ఎంపీపీ రేగా కాళిక అన్నారు.సోమవారం బీఎస్ఎస్ నేస్తం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో భట్టుపల్లి కస్తూరి బా విద్యాలయంలో పదివ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ పదివ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు, ఉద్యోగాలకు పది మార్కులే ప్రమాణికంగా తీసుకుంటుందని సూచించారు.కష్టపడే వయస్సులోనే ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి అందుబాటులో ఉన్న టెక్నాలజీని కూడా తీసుకొచ్చిందని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు శ్రీదేవి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య,యువజన విభాగం అధ్యక్షులు గుడ్ల రంజిత్ కుమార్,చొప్పాల ఉప సర్పంచు బోడ ప్రశాంత్,యువజన విభాగం మండల కార్యదర్శి సిద్ది సునీల్,నేస్తం స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు బోడ సాంబశివరావు,ఈసం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

వీణవంకమండలంలోనిచుట్టుపక్కల గ్రామాల బి.ఆర్.ఎస్. కార్యకర్తలుకు.ముఖ్యగమనిక.నేడు ఉదయం 10:00 గంటలకు "V" కన్వెన్షన్ కరీంనగర్ పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు GV రామక్రిష్ణా రావు గారి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడుతుంది. కావున ఎంపీపీలు జెడ్పీటీసీలు మున్సిపల్ చైర్మన్లు సర్పంచులు ఎంపీటీసీ లు కౌన్సిలర్ లు మాజీ ప్రజా ప్రతినిథులు ముఖ్య కార్యకర్తలు అందరూ తప్పని సరిగా హాజరు కావాలని మనవి. మీ లిపాడి కౌశిక్ రెడ్డి రాష్ట్రప్రభుత్వ విప్ & ఎమ్మెల్సీ

# రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళన కార్యక్రమం..


**శేరిలింగంపల్లి,(గ్రామ దండోరా):** శ్రీ శోభకృతి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని, చందానగర్ లో గల విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణమునందు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ముందుకగా కౌండిన్య నందూరి వెంకటేశ్వర రాజు ప్రార్థనా శ్లోకాలు పఠిస్తూ పండితులను సభకు ఆహ్వానించారు.ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్య సాయి జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కటకం వెంకటరామ శర్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శతావధాని మలుగ అంజయ్య , డాక్టర్ రాజారత్నం తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ యూనివర్సిటీ తెలుగు శాఖ ఆచార్యులు దేవా రెడ్డి విజయలక్ష్మి విచ్చేసి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రసంగిస్తూ శుభకృత్ నుండి శోభకృత్ లోకి ప్రవేశించిన ఉన్న మన అందరికీ శోభాయమానం జీవితాన్ని



ప్రసాదించమని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ మీ అందరికీ శోభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు. ఈ సందర్భంగా శేరిలింగం పిల్లి మండలంలో గత 30 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేర నిర్విరామంగా స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్న మాన్యులు తాడిబోయిన రామస్వామి యాదవ్ అభినందిస్తున్నాను. ఈ నాటి కార్యక్రమమైనా ఉగాది కవి సమ్మేళనంలో మన మండలంలోని కవుల సమ్మేళనం. కవుల పని ఎంత బద్ధంగా ఉంటుందంటే సూర్యుడు జొరబడ లేని ప్రదేశానికి కూడా కవి జొరబడతాడని ప్రశస్తి. కవిత్వం వాళ్లకు తీరని దాహం. తాను చూస్తున్న సమాజంలోని ప్రతి అంశం కవిత్వానికి వస్తువులుగా ఉపయోగించుకో గలుగుతారు. ఏ కాలంలో అయినా కవిత్వం సమాజం దఆర్శఇనఇకమఏ. సమాజగతంగా ఉండటమనేది కవిత్వం లక్షణం. ఆయా కాలాల్లోని రాజులు, సంస్థానాధీశులు, జమీన్ దార్లు కవులకు పట్టం కట్టారు. నేడు కూడా సాహిత్య పోషకుడు కొదువలేదు. సాహిత్యం సంస్థలు, ప్రభుత్వం సంస్థలు, వ్యక్తికీ గా సాహిత్య పిపాస కులు అలరిస్తూనే ఉన్నారు. కవిత్వం రసాత్మకమైన ఒకప్పుడు రాజాదరణ పొందితే ఇప్పుడు కవిత్వం సమాజగత మై ప్రజా చైతన్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. నేటి సమాజంలో జరుగుతున్న నఐచ్యపఉ చర్యలను ఎండగడుతూ, సమసమాజం స్థాపనకు చేతులు చాచి ఆహ్వానం పలుకుతుంది. ప్రజాస్వామ్య దేశంలో అపుడపుడు కవులకు ఆటంకాలు కల్పిస్తున్న భయపడకుండా తమ గళాన్ని కలంతో నింపుతున్నారు. కవిత్వాన్ని చదవడం అలవర్చుకోవాలి. కవుల రచనల్ని ఆదరించాలి. కవులను సత్కరించాలి. ఇదే మన నుండి వారు కోరేది. వారి స్వేచ్ఛను వారికి ఉండనీయాలి. అపుడే సమాజానికి శాంతి చేకూరుతుంది.ఈ కవి సమ్మేళనంలో 50 మంది కవులు పాల్గొని, తమ కవిత గానంతో సభను అలరించారు. తదనంతరం కవులను అతిథులను శాలువా ,జ్ఞాపిక, పుష్పగుచ్చాలతో పాటు సాంప్రదాయ బద్దంగా ,ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జనార్ధన్, పాలం శ్రీను, విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# దొరతనం ఓడింది.. తానూ వీరత్వం నిలిచింది

గునపాలతో నీదు గుండెల్లో పొడిచినా కత్తులతో చీల్చినా కుత్తుకను నులిమినా ధీరుడిగా నిలిచావు తానూ తెలంగాణ జ్యోతివై వెలిగావు తానూ" అప్పట్లో ఆ గిరిజన వీరుడి త్యాగాన్ని స్మరిస్తూ ప్రజలు పాడుకునేవారు. తానూ కుటుంబం నీతీ నిజాయితీ, నిబద్ధతకు పెట్టింది పేరు. మాటిస్తే ప్రాణాలు పోయినా మాటపై నిలబడే తత్వం.. ఎవరికి ఆపదొచ్చినా వెన్నంటే నిలిచే దయాగుణం. ప్రజలను దోచుకుంటున్న భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసే ధీరత్వం. ఆ కుటంబానిది పోరాట యోధుల వారసత్వం. అందులో తానూ నాయక్, దర్యా నాయక్‌లు దళకమాండర్లు. ఒడిసెలతో రాళ్ల విసరటంలో, తుపాకీ ఎక్కుపెట్టడంలో రణధీరులు. జాటోతు మంగి, హాము దంపతులది ఉమ్మడి వరంగల్ జిల్లా ( ప్రస్తుతం జనగాం జిల్లాలో ఉంది) లోని దేవరుప్పల మండలంలోని ధర్మాపురం పడమటి తండా (ఇది పూర్వం నల్లగొండ జిల్లాలో వుండేది). పల్లె పల్లెకూ చరిత్ర ఉన్నట్టు ఆ ఊరి చరిత్ర మామూలు చరిత్ర కాదు. ఉద్యమ చరిత్ర. విప్లవానికి తొలిపొద్దు ధర్మపురం. అధర్మాన్ని ఓడించి ధర్మాన్ని నిలబెట్టింది. మంగి దంపతులకు ఆరుగురు కొడుకులు. జోద్య, సోమ్లు, సాంక్రు, దర్యా, తాను, దాసు(కిషన్)లు. వీరంతా ఉద్యమం కోసం శ్రమశక్తిని మాత్రమే కాదు ప్రాణాలను ఫణంగా పెట్టారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వేగు చుక్కలై వెలుగొందారు.నిజాం నిరంకుశ పాలనకు వంతపాడుతూ...ప్రజల భూములను లాక్కుంటూ, మానప్రాణాలతో చెలగాటమాడే రామచంద్రారెడ్డి ఊరు విసునూరుకు ధర్మపురం పడమటి తండా పది, పన్నెండు కిలోమీటర్ల దూరంలో వుండేది. ధర్మపురం భూస్వామి రాఘవరావు పెద్ద భూస్వామి. విసునూరు దొరలాగే ప్రజల్ని పీడించేవాడు. పడమటి తండాలో గిరిజనులకు చెందిన భూమిపై దొర కన్నుపడింది. సారవంతమైన భూముల్ని లాక్కునేందుకు భూస్వామి తన అనుచరుల్ని ఆ తండా మీదికి పంపాడు. బెదిరించి లాక్కోవాలని చూశాడు. దీనికి హాము కుటుంబం అడ్డుగా నిలిచింది. దొర అకృత్యాన్ని తిప్పికొట్టింది. దీంతో భూస్వామికి హాము కుటుంబం కంట్లో నలుసై కూర్చుంది. పక్కనే ఉన్న రామారం గ్రామానికి చెందిన బ్రాహ్మణుడి భూములవీ. నయానో భయానో ఆ బ్రాహ్మణుడి నుండి లాక్కున్నప్పటికీ గిరిజనులు మాత్రం ఆ భూముల్లోనే ఉన్నారు. వ్యవసాయంపై అధార పడి జీవిస్తున్న గిరిజనులు భూమిని వదులుకునేందుకు సిద్ధంగా లేరు. చావో.. రేవో.. తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. అక్కడి గిరిజనుల్ని సంఘటితం చేయడంలో హాము కుటుంబానిదే ప్రధాన పాత్ర. తండాపై దాడికి తెగబడిన దొర అనుచరుల్ని ప్రతిఘటించి వెనక్కిపంపారు. ఇది దొరకు తలవంపు ఘటనే! ఈ గ్రామంలో ప్రతిఘటనోద్యమం మొదలయ్యేనాటికి ఎర్రజెండా ఆంధ్రమహాసభ రూపంలో గ్రామాల్లోకి విస్తరిస్తోంది. ఆ సంఘం మహాసభలు గిరిజన బిడ్డల్ని పోరాటం వైపు మళ్లించాయి. ఆ వెలుగులోనే పడమటి తండాలో ఎర్రజెండా రెపరెపలాడింది. సంఘం అగ్ర నాయకులు ఆరుట్ల రాంచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు లాంటి ముఖ్య నాయకులు ఆ గ్రామంలో పర్యటించారు. 'భూస్వామి కుట్రలకు వ్యతిరేకంగా నిలబడండి. అండగా మేముంటాం' అంటూ భరోసానిచ్చారు. దీంతో భూస్వామి రాఘవరావు ఆగడాలకు అడ్డుకట్ట పడింది. పోరాటం తీవ్రరూపం దాల్చడంతో ఆ కుటుంబానికి చెందిన హాము కొడుకులు ఆరుగురూ ఉద్యమం వైపు నిలబడ్డారు. తాను, దర్యా నాయక్‌లు ఉద్యమంలో ముందు పీఠిన నిలిచారు. ఆ తండాపై పోలీసులు, దొరలు, రజాకార్లు కక్ష గట్టి దాడులు జరిపినా తాను, దర్యా మాత్రం వెనుకడుగు వేయలేదు. విసునూరు నుంచి పోలీస్ బలగాలతో దేశ్‌ముఖ్ కొడుకు బాబుదొర తండాపై దాడి చేశాడు. నల్లగొండ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి, జిల్లా కలెక్టర్ సమక్షంలో గిరిజనుల్నీ, తాను తల్లిదండ్రులనూ చిత్ర



హింసలు పెట్టారు. కొడుకుల జాడ చెప్పాలని, కమ్యూనిస్టు నాయకుల్ని పట్టించాలని వేధించిప్పటికీ సమాచారం మాత్రం చెప్పలేదు. ఇక విసిగిపోయిన ముష్కరులు హాము చేయిని విరగ్గొట్టారు. ఇండ్లలోని వస్తువులనూ, నిల్వ చేసుకున్న పంటనూ దోచుకున్నారు. తండాకు నిప్పు పెట్టి కాల్చేశారు.మరో రోజు రజాకార్లు పెద్ద ఎత్తున తండాను ముట్టడించి క్యాంపు పెట్టించారు. మహిళలను చెరబట్టాలని ప్రయత్నించిన, పోలీసులపైనా, రజాకార్లపైనా హాము కోడలు జాటోతు పూలీ (జోద్యా భార్య) తిరగబడింది. మరి కొందరు మహిళల సహాయంతో రజాకార్ల కండ్లల్లో కారంపొడి చల్లి, కొడవండ్లతో దాడి చేశారు. రోకలి బండలందుకుని తరిమికొట్టారు. దళకమాండర్‌గా ఉన్న తానూను పట్టుకునేందుకు మరోసారి తండాపై దాడి చేశారు. భూస్వాములంతా మూకుమ్మడిగా వచ్చారు. కమ్యూనిస్టు కేంద్రాలపై దాడులు చేయించారు. పోలీసుల్ని, రజాకార్లను ఉసిగొల్పారు. కేసులు పెట్టించారు. జోద్యా, సాంక్రులను అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపారు. తానూ, దర్యాను పట్టించాలని బాబుదొర తండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు. చిత్రహింసలు పెడుతూ మహిళలను వేధించారు. హాము రెండో కొడుకు జాటోతు సోమ్లా (తానుకు రెండో అన్న) పోలీసులకు దొరికాడు. అప్పటికే కాలి బూడిదైన గూడాన్ని పునర్నిర్మాణం చేసేందుకు కట్టెలు, కావాల్సిన దూలాలు సమకూర్చుకున్నారు. ఆ కర్రలతోనే తల్లిదండ్రుల కండ్లెదుటే మరో నలుగురిని కలిపి తండా వాసులతో బలవంతంగా చితిపేర్పించారు. బంధించిన నల్గురినీ తాళ్లతో కట్టి చితిపై పడుకోబెట్టారు. అయినా కమ్యూనిస్టుల జాడను గానీ, తానూ వివరాలను గానీ వారు చెప్పలేదు. దీంతో గిరిజనుల కండ్లెదుటే సోమ్లా, జాటోతు రెడ్యా, ఆజ్మీరా బలరాం, చెంద్రు, రాము, బోడ గోల్యా, తావుర్యా, దారవత్ కిషన్‌లను సజీవ దహనం చేశారు. ఇందులో ఇద్దరిని దగ్గర్లో వున్న గుట్టల వద్ద కాల్చి చంపారు. 'వారిని పట్టించినా వీరిని వదలరు. అందరినీ కలిపి చంపేస్తారు' అని భావించి, కళ్లెదుటే కన్న బిడ్డలు మంటల్లో కాలిపోతుంటే మెదపకుండా మొక్కవోని ధైర్యంతో వున్నారు. వృద్ధాప్యంలో ఉన్న వాళ్లంతా గుండెలవిసేలా ఏడ్చారు. 'తండాను శ్మశానంగా చేస్తాం' అని దొర అన్న మాటలతో తండావాసుల్లో ఇంకా కసి పెరిగింది. దొరకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ముందుకెళ్లేందుకు గూడెం మొత్తం దృఢనిశ్చయంతో కదిలింది.జూలై 4 న విసునూరు దేశ్‌ముఖ్ గుండాలు జరిపిన కాల్పుల్లో దొడ్డి కొమరయ్య వీరమరణం పొందాడు. ఈ విషయం తెలిసి తానూ నాయక్ ముందుగా కడివెండికి చేరుకున్నాడు. ఆ గుండాలపై తానూ కొదమ సింగమై ప్రతి దాడి చేశాడు. ఆ తర్వాత తానూ నాయక్ విసునూరు, మొండ్రాయి, కడవెండి ఆ చుట్టు పక్కల గ్రామాల్లోని భూస్వాముల ఇండ్లపై దాడులు జరిపాడు. పోలీసుల కాల్పుల నుండి తప్పించుకున్నారు. బాబు దొర చేయని ప్రయత్నమంటూ లేదు. మొండ్రాయిలో గిరిజనుల భూముల్ని భూస్వామి కదారి నర్సింహరావు, రామచంద్రారావు లాక్కుంటుంటే వారికి వ్యతిరేకంగా ఉద్యమించారు. అక్కడే దొర రైస్‌మిల్లుపై దాడి చేసి ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. పోలీసు క్యాంపులపై దాడులు చేసి ఆయుధాలు ఎత్తుకెళ్లారు. మరో దళనాయకుడు, ఆ ఏరియా నాయకుడు యర్రంరెడ్డి మోహన్‌రెడ్డిని కుట్ర చేసి పోలీసులు పట్టుకెళ్లి పోలీస్ క్యాంప్ లో బంధించారు. ఎలాగైనా మోహన్‌రెడ్డినే తీసుకురావాలని లక్ష్యంతో తాను నాయక్ దళం ఆ పోలీస్ క్యాంప్ ముట్టడించి మోహన్‌రెడ్డిని తీసుకెళ్లారు. తానూ ప్రసంగాలకు గిరిజనులు ఆకర్షితులై ఉద్యమంలో చేరేవారు.తానూ పెద్దన్న కొడుకు జనార్ధన్ చిన్న పిల్లవాడైనా పోరాటంలో ముందున్నాడు. తానూ తమ్ముడూ దర్యా నాయక్ దళకమాండర్‌గా నల్లా నర్సింహులు కుడి భుజంగా పని చేశాడు. జనగాంలో విసునూరు దేశ్‌ముఖ్ బాబుదొరను చంపడంలో దర్యా నాయక్‌ది కీలక పాత్ర. దర్యాకు వేసిన ఉరి శిక్ష యావజ్జీవ శిక్షగా మారింది. ఈ ప్రాంతంలో తానూ నాయక్ కమ్యూనిస్టుల బలోపేతానికి పునాది వేశాడు. గిరిజన గుడాలన్నింటినీ కమ్యూనిస్టు కేంద్రాలుగా మార్చడంలో తానూ కృషి ఉంది. పోలీసులు, రజాకార్ల నుంచి ఎన్నోసార్లు తప్పించుకున్న తాను నాయక్ మొండ్రాయి దగ్గర నీలిబండ తండాలో మార్చి 20, 1950న పోలీసు బలగాలకి చిక్కాడు. అతడిని దొర గడీలో బంధించి చిత్ర హింసలు పెట్టారు. ఎంత హింసించినా మొక్కవోని ధైర్యంతో వున్నాడు తానూ. నల్లా నర్సింహులు, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, చకిలం యాదగిరిరావు, నరహరిలతో పాటు ముఖ్య నాయకుల్ని పట్టిస్తే వదిలేస్తామని, కేసుల్లేకుండా చేస్తామని చెప్పినా నాయకుల్ని పట్టించేందుకు తానూ నిరాకరించాడు. పోలీసులు సైతం తానూ ధీరత్వాన్ని చూసి ఆశ్చర్యపోయారు. దొరల ఒత్తిడితో బండి చక్రానికి కట్టి తానూ నాయక్ ను తూపాకితో కాల్చిచంపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తానూ కుటుంబం మొత్తం ఎన్నో ఒడిదిడుగులకు లోనైంది. ఉద్యమం కోసం కుటుంబమంతా త్యాగం చేసి చరిత్రలో నిలిచారు. వారి త్యాగాన్ని చరిత్రెప్పుడూ విస్మరించదు. వారెప్పుడూ అజేయంగా.. ఉద్యమ తొలిపొద్దులా.. నిలుస్తూనే ఉంటారు. తానూ నాయక్ తమ్ముడూ జాటోతు దర్యానాయక్ వందేండ్లు నిండి (107) నేటికి మన కండ్ల ముందు సజీవ సాక్ష్యంగా ఉద్యమ ప్రతిరూపంగా ఉన్నాడు.



( తానూ నాయక్
73వ వర్ధంతి సందర్భంగా..)
మామిండ్ల రమేష్ రాజా
రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ
(ఎంఎల్) లిబరేషన్
సెల్: 7893230218

## రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్: (గ్రామ దండోరా):** కుత్బుల్లాపూర్ జీడిమెట్ల సరోజిని గార్డెన్ లో బీజేపీ నాయకులు రామిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జన్మదినం సందర్బంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్నీ ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాజీ మంత్రి కృష్ణ యాదవ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, డా. ఎస్ మల్లా రెడ్డి తో కలిసి హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈటల రాజేందర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శులు గరిగే శేఖర్ ముదిరాజ్, భరత్ సింహ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, బాలప్ప, వెంకట్, రాంచందర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## శోభకృత్(ఉగాది) ఉల్లాసం ఉత్సాహానికి ఊపిరి కావాలి



నూతన సంవత్సరం వచ్చింది అదియే శోభకృత్ నామ వచ్చరం ఉగాది ఉల్లాసం ఉత్సాహానికి ఊపిరి కావాలి పాత సంవత్సరానికి వీడ్కోలు కొత్త సంవత్సరానికి స్వాగతం కొంగొత్త ఆశలతో ఆకాంక్షలలతో అందరి ఆశలు నెరవేర్చాలి సంకల్పంతో ఆశయాలు సాధించాలి సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో ఆత్మీయత అనురాగంతో ఆప్యాయత అభిమానంతో ఆదరణ ఆనందంతో భందాలు అనుబంధాలతో ఆర్ధత సౌహార్ధతతో సహకారం సమన్వయంతో సహనం సంఘీబావంతో సమత మమత సమైక్యతతో సామరస్యత మానవీయత పరిమళాల భరిత భవితకు భద్రతకు నూతన వశ్చరం బాట కావాలి కుళ్ళ కుట్రల కుతంత్రాల కుయుక్తుల ఆటకట్టాలి పగలు పంతాలు కల్మషం కాఠిన్యం కలహాల కట్టడితో అగ్రవాదం ఉగ్రవాదం ఉన్మాధం అంతరించి స్వచ్ఛ భారత్ స్వయం సమృద్ధ స్వాభిమాన భారత్ అవతరించాలి ప్రకృతి ప్రళయాలను ఎదుర్కొనే మనోధైర్యం మానవాళికి కావాలి ఆయుధం ప్రతి ఇంట్లో ఉగాది సంబరాలతో తెలుగు సంస్కృతి ఉట్టిపడాలి ఉగాది సాంప్రదాయాలకు ఆచరణకు ఆలంబన కావాలి షడ్రుచుల ఉగాది పచ్చడే ఆరోగ్యదాయకం పర్యావరణ రక్షకులమై ఆరోగ్యం ఆనందంతో మనోల్లాసంతో మానవ మనుగడ సాధిద్దాం దేశం ప్రగతి పథంలో నడవాలిపంచాంగ శ్రవణంతో ప్రతి ఉగాది కావాలి ఓకోత్తోథయం కొంగొత్త ప్రతినతో ప్రగతిశీల కార్యచరణను ఆరంభించాలి మహిళా యువత సాధికారితతో శాంతి సౌభాగ్యాలతో విశ్వ మానవ సౌభ్రాతృత్వ సౌహార్ధతకు ఉగాది నూతన క్రాంతి కావాలి ఉగాది విశ్వ శాంతి సామరస్య సంఘీభావ రంగులతోజనోద్ధరణ ధీపిక కావాలి ప్రగతి కై పురోగతి కై ఉల్లాసమై ఉత్సాహమై ఆశావహ వెలుగులతో మానవాభివృద్ధికి ఉగాది ఉద్దీపన కావాలి నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక హైదరాబాద్ 9440245771

# నెఫ్రాలజీ ఫోరమ్ సహకారం తో కిడ్నీ మార్పిడి

**హైదరాబాద్,( గ్రామ దండోరా ):** కిడ్నీ మార్పిడిలో వస్తున్న విప్లవాత్మక మార్పులు అందుబాటులోకి వచ్చిన వైద్య విధానాలతో కిడ్నీ మార్పిడి నేడు సులభతరం అయిందని ప్రముఖ నెఫ్రాలజీ వేదులు పేర్కొన్నారు. సిటిజెన్ స్పెషాలిటీ ఆసుపత్రి లో హైదరాబాద్ నెఫ్రాలజీ ఫోరం ఆధ్వర్యంలో నగరంలోగల శరిటన్ హెూటల్ లో కిడ్నీ మార్పిడి.. వైద్య విధానంలో పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సదస్సు నిర్వహించారు. సిటిజెన్ ఆసుపత్రి ప్రముఖ డాక్టర్లు గోపాలుని సీరా పాని, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు రాష్ట్ర జీవందాన్ డైరెక్టర్ , నిమ్స్ ఆసుపత్రికి నెఫ్రాలజీ విభాగ డాక్టర్ స్వర్ణలత పాల్గొని మాట్లాడుతూ... కిడ్నీ మార్పిడికి, శస్త్ర చికిత్స అత్యంత ఆధునిక పద్ధతులు, మరియు సాంకేతిక పరిజ్ఞానం పై



అవగాహన సదససులు ఎంతో అవసరం అని అన్నారు సిటిజన్స్ హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ డా: సీరపాని మాట్లాడుతూ... ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా వైద్యులకు మరింత పరిజ్ఞానం కలగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ నూతన పద్ధతి ద్వారా ఇన్ఫెక్షన్ రాకుండా రోగి మరియు దాత వేగంగా కోలుకుంటారు అని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రోబోటిక్ శస్త్ర చికిత్సపద్ధతి ద్వారా తక్కువ సమయంలో రోగి మరియూ దాత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని సిటిజన్స్ హాస్పిటల్ ఊరాలజిస్ట్ మరియు రోబోటిక్స్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు.దాతలకు కిడ్నీ మార్పిడి కి నూతన్ రోబోటిక్స్ టెక్నాలజీ గురించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత నెఫ్రాలజీ ఫోరంపై ఉందని అన్నారు ఈ సదస్సులో సిటిజెన్ స్పెషాలిటీ హాస్పటల్ డైరెక్టర్ జీవందన్, డాక్టర్ స్వర్ణలత మరియు నగరంలోని ప్రముఖ నెఫ్రాలజీ డాక్టర్లతో పాటు దాదాపు 150 మంది వైద్యులు హాజరయ్యారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో దశ కంటి వెలుగు కార్యక్రమం



**వరంగల్,(గ్రామ దండోరా):** 29 వ డివిజన్ కమ్యూనిటీ హాల్ లో కంటి వెలుగు ప్రోగ్రాము ఇనుఉగురేషన్ చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి ఈ క్యాంపు లో గుండు సుధారాణి,కి బోకే ఇచ్చి స్వాగతం పలికిన కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామా రాజేష్ ఖన్నా ఏఐటీయూసీ అనుబంధం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యం గా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని కుంటి భద్రయ్య ఆలయ సమీపంలో గల డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ మునిసిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరై ప్రారంభించిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.ఈ కార్యక్రమం లో కంటి వెలుగు ఇంచార్జి మరియు స్టాఫ్ నర్స్ అర్. భాగ్యలక్ష్మి , సి.ఓ. జన్ను కోర్నెలు, రజిత, ఏ.ఎన్.ఎం.లు సులోచన బాయి మేరి , డేటా ఎంట్రీ ఆపరేటర్ శృతి తో పాటు స్థానికులు ఎండి. షఫీ కొడకండ్ల సదాంత్ ,తాళ్లపల్లి రమేష్ , రాచర్ల రాము , రాచర్ల జగన్ , పూజారి కుమారస్వామి, సబ్బని రాజు ,బొమ్మ కంటి క్రాంతి, ముప్పా సతీష్ , కాసర్ల చంద్రమౌళి , రడపాక కుమార్ , కుల్లా నవీన్ శశిధర్ , ఈటల రాధిక , మరియు ఆర్పీలు అంగన్వాడీ టీచర్స్ మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల పేరిట పదవతరగతి విద్యార్థులకు హాల్ టికెట్ లు ఇవ్వకుంటే సహించేది లేదు

### ఏ ఐ పి ఎస్ యు మెదక్ జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్




**మెదక్ జిల్లా,(గ్రామ దండోరా):** అఖిల భారత ప్రగతి శీల విద్యార్థి సంఘం మెదక్ జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్ మాట్లాడుతూ, ఫీజుల పేరిట పదవ తరగతి విద్యార్థులకు, పలు ప్రయివేట్ కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యం హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తే సహించేది లేదని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే మా అఖిల భారత ప్రగతి శీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై భౌతిక దాడులు చేయడానికి వెనుకాడబొమని ఏ ఐ పి ఎస్ యు మెదక్ జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్ పలు ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం ను హెచ్చరించారు. హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే, తరువాత జరిగే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఏ ఐ పి ఎస్ యు జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్ ఒక ప్రకటన లో తెలిపారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎవరైనా హాల్ టికెట్స్ విషయం లో ఇబ్బంది పడితే ఈ క్రింది నెంబర్ కి సంప్రదించాలని ఆయన అన్నారు. 9885588299, 8466806702.ఈ కార్యక్రమం లో ఏ ఐ పి ఎస్ యు రాష్ట్ర నాయకులు రమేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## టీఎస్పీఎస్సీ లీకేజ్ ఘటనకు కారకులను శిక్షించాలి: మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి:(గ్రామ దండోరా):** టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజ్ ఘటనకు కారకులను శిక్షించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జి మాధవరం కాంతారావు అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు సోమవారం కూకట్పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు హరీష్ రెడీ, బీజేపీ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ లతో కలిసి కూకట్పల్లి అసెంబ్లీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో నేటి వరకు ఒక ఉద్యోగం ఇచ్చిన దాఖల లేవు, విద్యార్థులు ఎన్నో సంవత్సరాలుగా హాస్టల్ లలో, రూమ్ లలో ఉంటూ, తిని, తినక కోచింగ్ లు తీసుకుంటున్న నిరుద్యోగుల జీవితాల ఆశలు అడిఆశాలు చేసి నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తుంది అని అన్నారు. ఓవైపు పరీక్ష పత్రాలు లీకై విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటే తనకేం సంబంధం అంటూ ఐటి శాఖ మంత్రి మాట్లాడడం తన చేతగానితనమే, రాష్ట్రంలో పాలనను పక్కన పెట్టి మంత్రులంతా కవితకు డిల్లీలో ఊడిదం చేస్తున్నారని ఆరోపించారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్ వారికి అనుకూలంగానే రిపోర్ట్ ఇస్తుంది. హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని, అదేవిధంగా ప్రశ్నా పత్రం లీకేజ్ ఘటన పై నైతిక భాధ్యత వహించి కేటీఆర్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మయ్య, కల్పనా, సద్గుణ రెడ్డి, వినోద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, మహిళలు, బిజెవైయం నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్,(గ్రామ దండోరా):** మాజీ మంత్రి వర్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జన్మదిన సందర్బంగా శామీర్ పేట్ లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ బీజేపీ నాయకులు బుచ్చిరెడ్డి, శేఖర్ యాదవ్, విగ్నేశ్వర్, గరిగె శేఖర్, రాజిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, కంది శ్రీరాములు, రామచందర్ నాయక్, సుమన్ రావ్, ఏర్వ వెంకట్, కృష్ణ యాదవ్, కుమ్మరి శంకర్, రాంచందర్ రావ్, అర్కల సుధా, అలివేలు, వారాల మహేష్, సాయి రాంరెడ్డి, జూల సందీప్, ఓరుగంటి అఖిల్ సాయి, విగ్నేష్, నర్సింగ్ రావ్, విజయ్ గుప్త, భూషణం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా కన్వీనర్ గా 'ఈదునూరి మహేష్' ఎన్నిక



**వరంగల్, (గ్రామ దండోరా):** తెలంగాణ ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ వరంగల్ జిల్లా కన్వీనర్ గా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఈదునూరి మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ తెలిపారు. శనివారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని ఆర్&బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్లేష్, రాజశేఖర్ లు పాల్గొని, సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన జర్నలిస్టులు తప్పక సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని ప్రతి ఎస్సి జర్నలిస్టుకు అందించి, ఎస్టి జర్నలిస్టుల కోసం గిరిజన బంధును ప్రవేశపెట్టి, డబుల్ బెడ్ రూం ఇళ్లలో సైతం ప్రత్యేక వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం కో కన్వీనర్లుగా నర్మెట యాదగిరి, అలువాల సైదులుకు భాధ్యతలను అప్పగించారు.



## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**జగద్గిరిగుట్ట, (గ్రామ దండోరా):** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య అన్నారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య పాల్గొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 27, 28న ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో నిర్వహించబోయే ధర్నా, నిరసన కార్యక్రమాలకు రాష్ట్రంలోని నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జరగబోయే పార్లమెంటు సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టనివ్వకుండా అడ్డుకుంటామని, ఎస్సీ వర్గీకరణ జోలికి వస్తే మాలలంతా ఏకమై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మద్దతుగా ఇప్పటికే అన్ని రాష్ట్రాల ఎంపీలను కలిసి మద్దతు కూడగట్టమన్నారు. మరొకసారి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రాల ఎంపీలకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు శిఖరాల విజయ్ బాబు, గ్యాదరి దశరథు, మద్దెల రాము, శ్రీనివాసు, మహేందర్, సుధాకర్ దుర్గయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.



## ప్రశ్నా పత్రం లీకేజ్ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలి

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్:(గ్రామ దండోరా):** టీఎస్పీఎస్సీ ప్రశ్నా పత్రం లీకేజ్ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు టీఎస్పీఎస్సీ ప్రశ్నా పత్రం లీకేజి సంఘటనకు నిరసనగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు గండిమైసమ్మ చౌరస్తా లో బీజేపీ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో ఎన్నో ఉద్యోగ నోటిఫికేషన్లు వేశారు, వాటిని కోర్టుల్లో వేయించి లిటిగేషన్లు పెట్టారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల మీద ఏర్పడ్డ తెలంగాణాను సుక్క, ముక్క తెలంగాణ గా మార్చిన ఘనత బిఆరేస్ దే, ఏళ్లకు ఏళ్లుగా హాస్టల్ లలో, రూమ్ లలో ఉంటూ, ఒక పూట తిని, ఒక పూట తినక కోచింగ్ లు తీసుకుంటున్న నిరుద్యోగుల జీవితాల ఆశల్లో నీళ్లు పోసారు. గ్రూప్ – 1 లో క్వాలిఫై అయిన ఇరవై ఐదు వేల మంది పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ముప్పై లక్షల మంది జీవితాలు రోడ్డున పడ్డాయి. వారి తల్లిదండ్రుల ఉసురు మీకు తగులుద్ది, రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు గాలిలో పెట్టిన దీపం లెక్క తయారయ్యాయి. ఇక్కడున్న ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని నిలదీయాలి, ప్రశ్నా పత్రం లీకేజి ఘటన పై స్పందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్ వారికి అనుకూలంగానే రిపోర్ట్ ఇస్తుంది, ఈ విషయమై హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని, ప్రశ్నా పత్రం లీకేజ్ ఘటన పై నైతిక భాద్యత వహించి కేటీఆర్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ వద్దు ఆశయే హద్దు



### (మార్చి 21 ప్రపంచ కవిత దినోత్సవం సందర్భంగా )

ఎవడో విలువ ఇవ్వలేదని,నీ విలువ తగ్గదు. నీ జీవితం నీకు విలువైనది.నీకు, నువ్వు ఏంటో తెలిస్తే ఒకరి మాటలతో పనిలేదు.ఎందరిలో ఉన్నా సరే, నీ కంటూ ఒక ప్రత్యేక స్థానం మిగిలిపోతుంది.నీ చేతలు నీ మాటలు నీ చిరునామ అవుతుంది నీ మనసును బాధ పెట్టే వ్యక్తులకు నీ విలువ తెలియాలంటే, నీవు వాళ్ళను నిర్లక్ష్యం చేసేది నేర్చుకోవాలి.నీ సామర్థ్యం నీ సమన్వయత సంఘీభావం సౌహార్దతలే నీ ఉనికి కావాలి నిరాశ (చెందకండి,) వద్దు ఆశయే హద్దు అభివృద్ధియే మన పద్దు కావాలి తెలివి మనకు శక్తిని, యుక్తిని ఇస్తే, వ్యక్తిత్వం మనకు గౌరవాన్ని ఇస్తుంది. సామాజిక హోదా నిస్తుంది ఆకర్షణగా నిలుస్తుంది ఆదర్శంగా నిలుపుతుంది నీవు నీవు నిజమైతే,నీ చుట్టూ ఎన్ని అబద్దాల మనుషులు ఉన్నా సరే,నిన్నేమి చేయలేరు.నిజం నిప్పు లాంటిది.అందులో, అబద్దాలు బూడిద కావలసిందే.అపజయాలను చూసి నిరాశచెంద వలదు. అదుపు లేని ఆలోచనలు శత్రువు కన్నా ప్రమాద కరం ఆందోళనలు ఆపుదాం ఆలోచనలను మేలుకొలుపుదాం ఉషారు ఉల్లాసం ఉత్సాహంతో నూతన జీవన శైలికి" జై" కొడుదాం నూతననేదునూరి కనకయ్య అధ్యక్షులు సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక తెలంగాణ ఎకనామిక్ ఫోరం తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం హైదరాబాద్‌జి 9440245771



## రాష్ట్ర యువమోర్చ కోశాధికారి రఘునాథ్ యాదవ్ అద్వర్యంలో భారీ చేరికలు

**శేరిలింగంపల్లి:(గ్రామ దండోరా):** శేర్లింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ, శ్రీరామ్ నగర్, కొండాపూర్ బీజేపీ కార్యాలయంలో కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీల నుంచి బీజేపీ సీనియర్ నాయకులు రాములు గౌడ్, కార్యదర్శి కరణ్ గౌడ్, శ్రీకాంత్, తేజ రెడ్డి, ప్రసాద్, మరియు మమ్మద్ ఆధ్వర్యంలో దాదాపు 250 మంది భారతీయ జనతా పార్టీలో చేరారు. రాష్ట్ర యువమోర్చా కోశాధికారి రఘునాథ్ యాదవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరీ ముఖ్యంగా మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఒక్కటే మన ప్రధాన లక్ష్యంగా పనిచేయడం, దాని కోసం ప్రతి ఒక్కరు పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ, కెసిఆర్ అవినీతి ఎండగట్టాలని సూచించారు. మన ఈ లక్ష్య సాధనలో మీకు ఎలాంటి సమస్య వచ్చిన మీకు అందుబాటులో ఉంటానని వారికి భరోసా కల్పించారు. పార్టీలో చేరినవారిలో శివారెడ్డి, నవీన్, వంశీ, ధను, వెంకట్, బాబీ, జాన్, గోపాల్ తదితరులు ఉన్నారు.

# ఓటీటీ కంటెంట్‌లో అశ్లీలత ఉంటే కఠిన చర్యలు

### ఎలాంటి చర్యలకైనా వెనకాడేది లేదు: అనురాగ్ ఠాకూర్




**న్యూఢిల్లీ:** ఓటీటీ కంటెంట్‌లో క్రియేటివిటీ పేరుతో అశ్లీలత, అసభ్యకర పదజాలం వాడితే చూస్తూ ఊరుకోమని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హెచ్చరించారు. ఓటీటీ ప్లాట్‌ఫాంలలోని కొన్ని సినిమాలు, వెబ్ సిరీస్‌లు అసభ్యకరంగా ఉంటున్నాయని వస్తోన్న ఫిర్యాదులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్వేచ్ఛ అనేది కేవలం క్రియేటివిటీ కోసమేనని.. అశ్లీలతకు కాదని స్పష్టం చేశారు. అవధులు దాటితే ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి వెనకాడదని హెచ్చరిక చేశారు.'కేవలం క్రియేటివిటీ కోసమే ఈ ప్లాట్‌ఫాంలకు స్వేచ్ఛ ఇచ్చారు, అశ్లీలతను చూపించడానికి కాదు. ఎవరైనా పరిధి దాటినా, క్రియేటివిటీ పేరుతో అసభ్యకర పదజాలాన్ని వాడినా అస్సలు అంగీకరించం' అని అనురాగ్ ఠాకూర్ అన్నారు. ఓటీటీ ప్లాట్‌ఫాంలలో అశ్లీలత, అసభ్యకర పదజాలం ఎక్కువైపోతోందని వస్తోన్న ఫిర్యాదులపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని ఠాకూర్ చెప్పారు. ఒకవేళ ఓటీటీ నిబంధనల్లో మార్పులు చేయాల్సి వచ్చినా దానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వెనకాడదని స్పష్టం చేశారు. ఒక్కసారి ప్రభుత్వం చర్యలు తీసుకున్నాక మళ్లీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న సెన్సార్‌షిప్ వ్యవస్థ గురించి ఠాకూర్ మాట్లాడుతూ.. 'కంటెంట్‌పై వచ్చిన ఫిర్యాదులను మొదటి దశలో పరిష్కరించాల్సిన బాధ్యత నిర్మాతదే. అందిన ఫిర్యాదుల మేరకు అవసరమైన మార్పులు చేసి 90 నుంచి 92 శాతం వారే పరిష్కరించాలి. ఆ తరవాత ఫిర్యాదులను పరిష్కరించే బాధ్యత వారి అసోసియేషన్ చూసుకోవాలి. అసోసియేషన్‌లో వీలైనంత వరకు ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించాలి. చివరిగా ఆ ఫిర్యాదులు ప్రభుత్వం దగ్గరికి రావాలి. నిబంధనలకు అనుగుణంగా ఇక్కడ శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. కానీ, గత కొన్ని రోజులుగా ఈ ఫిర్యాదుల సంఖ్య పెరగడం మొదలైంది. దీన్ని మా మంత్రిత్వ శాఖ చాలా సీరియస్‌గా తీసుకుంటోంది. ఒకవేళ ఈ వ్యవస్థలో ఏదైనా మార్పులు అవసరం అనుకుంటే వాటిని చేయడానికి మా మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉంది' అని హెచ్చరించారు. ఓటీటీ సెన్సార్‌షిప్ కోసం ఒక కొత్త వ్యవస్థను తీసుకురావాలని కిందటేడాది వచ్చిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఓటీటీ ప్లాట్‌ఫాంలలో విడుదలకు ముందే కంటెంట్‌ను సెన్సార్ చేయడానికి ఒక ప్రివ్యూ కమిటీని ఏర్పాటుచేయాలని మీర్జాపూర్‌కు చెందిన సుజీత్ కుమార్ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన చీఫ్ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన బెంచ్ తిరస్కరించింది. అటువంటి వ్యవస్థ ఏర్పాటు ఆచరణ సాధ్యం కాదని తేల్చి చెప్పింది.

# రైతులకు అండగా కెసిఆర్ సర్కార్

### సమస్యలు ఉంటే దృష్టికి తేవాలి: ఎమ్మెల్యే

**మెదక్:** రైతులకు ఎలాంటి ఆపదలు, సమస్యలు ఎదురొచ్చినా పరిష్కారం కోసం అధికారులు, పాలకుల తమదృష్టికి తేవాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన సిఎం కెసిఆర్ తన చిత్తశుద్ధిని చాటిందన్నారు. రైతుకు ఇచ్చిన హామీ మేరకు పనులు జరుగ బోతున్నాయని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. సమస్యలు పరిష్కారం చేసేందుకు ఎప్పడు సిద్ధమేనని అన్నారు. రైతుల సంక్షేమాభివృద్ధికి సర్కారు ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. రైతులు నష్టపోవద్దనే సదుద్దేశంతో పంటలకు నీరు వదులాలని నిర్ణయించామని అన్నారు. రైతులు తమ సమస్యలపై అధైర్య పడొద్దని ఆయన హితవు చేశారు.. రైతుల సంక్షేమం కోసం సర్కారు కొత్తగా ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నట్లు చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర సర్కారు చిత్తశుద్ధితో పని చేస్తుందని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. రైతుల మేలు కోరి రైతు శ్రేయస్సు కోసం రాష్ట్ర సర్కారు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి, పంటల సాగు, వాటి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే, కావాలనే రాజకీయ దురుద్దేశంతో కాంగ్రెస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించా రు. రైతులకు వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఎప్పుడు నమ్మొద్దని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం రైతులు బాగుంటనే దేశం సుభిక్షంగా ఉంటుందని, రైతులు సుఖః సంతోషాలతో ఉన్నప్పుడే ఆశించినంత ధాన్యం, పంటల దిగుబడి సమృద్ధిగా వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తొలిసారిగా రైతుకు బీమా పథకాన్ని తెచ్చారని ఎమ్మెల్యే అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన రైతు బీమా పథకం ప్రపంచ చరిత్రలోనే తొలిసారిదని అన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధికి చర్యలు

**పెద్దపల్లి:** రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కిందని పేర్కొన్నారు. రైతు సమస్యలను పరిష్కరించడంతోపాటు గోదాంల నిర్మాణం,తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. గ్రామాల్లో ఎటు చూసినా పచ్చదనంతో ఉండేలా చెట్లను పెంచుకోవాలనీ, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మనోహర్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలాభివృద్ధి కోసం ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్‌ను కొనుగోలు చేసే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం, పచ్చదనం పెంపొందిం చేందుకు హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించు కునేందుకు ట్రాక్టర్లను వినియోగించాలన్నారు. గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేందుకు ట్రాక్టర్లను వాడుతూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కరోనా నేపథ్యంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూనే తమ వీధులను శు భ్రంగా ఉంచు కోవాలన్నారు.

## వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు

**జనగామ:** గత హరితహారంలో నాటిన మొక్కలను కాపాడుకుంటూ వచ్చే హరిత హారం కార్యక్రమం కోసం సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి జిల్లా పంచాయితీ అధికారులు సూచించారు. ఎగువప్రాంత జనగామ జిల్లాలో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పెద్దఎత్తున నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గతేడాది హరితహారంలో చేపట్టిన మొక్కలు ఎండిపోకుండా కాపాడాలనిఅన్నారు. స్థానిక అధికారులు వాటి రక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. మొక్కల సంరక్షణ కమిటీలు మండల, డివిజన్ స్థాయిలలో ఉంటాయన్నారు. జాతీయ రహదారి వెంట నాటిన మొక్కల సంరక్షణకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కమిటీలు వేయను న్నామని తెలిపారు. జనగామ జిల్లాలో తెలంగాణకు హరితహారం

# మిషన్ భగీథతో తాగునీటి సమస్యకు చెక్

**హైదాబాద్:** హరితహారం కింద నాటిన మొక్కలు ఈ ఎండాకాలంలో ఎండిపోకుండా అన్ని జిల్లాల్లో అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు మిషన్ భగీథ కార్యక్రమాన్ని చేపట్టామని, వేసవిలో పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్లతో తాగునీటిని అందిస్తామని మంత్రి అన్నారు. ప్రజలకు తాగునీటిని అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత అన్నారు. సమస్యను పూర్తిగా రూపుమాపాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకానికి రూపకల్పన చేశారన్నారు.ఈ వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పోచంపాడ్ నుంచి నీటిని తీసుకొచ్చి సరఫరా చేస్తామన్నారు. తాగునీటికి సం బంధించి ఎలాంటి సమస్యలుంటే స్థానిక కౌన్సిలర్లను సంప్రదించాలన్నారు. గత ఏడాది కోట్ల మొక్కలు రాష్ట్రవ్యాప్తంగా నాటి సంరక్షిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది కూడా జిల్లాలో సుమారు కోటి మొక్కలు నాటడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చేందుకు హరితహారం పథకం ప్రారంభిం చామని అన్నారు.

# రైతుల పేరిట రాజకీయం చేయొద్దు

### అకాల వర్షాల నష్టాన్ని అంచనా వేస్తున్నాం

### వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి

### నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్న పల్లా



**హైదరాబాద్:** రైతుల పేరిట రాజకీయం చేయొద్దు అని ప్రతిపక్షాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిహెచ్చరించారు. అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాలపై రాజకీయాలు చేయడం తగదన్నారు. వర్షాలపై ప్రభుత్వం నాలుగు రోజుల ముందే ప్రజలను, రైతులను అప్రమత్తం చేస్తుంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో పర్యటించామని తెలిపారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పామని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం చేసే దీక్షలను రైతులు గమనిస్తారు. ఈ ప్రభుత్వం రైతులు, సాగుకు తొలి ప్రాధాన్యత ఇచ్చిందని స్పష్టం చేశారు. ధాన్యం కొనేది లేదని కేంద్రం చెప్తే కాంగ్రెస్ నేతలు ప్రశ్నించలేదు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్‌తో రైతుల్లో విశ్వాసం పెరిగింది అని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇదిలావుంటే ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను తప్పకుండా ఆదుకుంటామని రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ఎల్పీ లో ఎమ్మెల్యేలు వివేకానంద గౌడ్, సండ్ర వెంకట వీరయ్య, గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పరిశీలించారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. కేంద్రం ఎలాంటి సహాయం చేయకున్నా రైతులను ఆదుకుంటున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని స్పష్టం చేశారు. పంట నష్టం అంచనాలు పూర్తయ్యాక రైతులను తప్పకుండా తప్పకుండా ఆదుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి బృందాలను పంపించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై కూడా ఉందన్నారు. పంట నష్టంపై గతంలో కేంద్రానికి ఎన్నిసార్లు అంచనాలు పంపినా నిధులు ఇవ్వలేదని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం లేని రాష్ట్రాలకు కేంద్రం ఏ రకంగానూ సహాయపడటం లేదన్నారు. కేంద్రం తెచ్చిన ఫసల్ బీమా యోజనతో రైతులకు ఎలాంటి లాభం లేదన్నారు. ఫసల్ బీమా యోజనతో రైతులకు నష్టం.. ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం చేకూరుతుందన్నారు. ఈ పథకం స్థానంలో కేంద్రం కొత్త పాలసీని తేవాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.



# బాక్సర్‌గా అలరించునున్న 'శ్రీలీల'..!

ప్రెసెంట్ టాలీవుడ్ చిత్ర పరిశ్రమ లో ఫుల్ గా వినబడుతున్న హీరోయిన్ పేరు శ్రీలీల. ఐతే ఇటీవల విడుదలైన ధమాకా మూవీ తో కెరీర్ లో తొలి విజయాన్ని అందుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం తెలుగు లో అరడజనుకు సినిమాల్లో నటిస్తోంది.అగ్ర హీరో లతో పాటు యంగ్‌స్టర్స్ తో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వం లో రూపొందుతోన్న సినిమా లో శ్రీలీల కీలక పాత్ర లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఐతే ఈ సినిమాలో శ్రీలీల బాక్సర్ పాత్ర చేస్తోన్నట్లు సమాచారం. ఈ రోల్ కోసం ఆమె బాక్సింగ్ పాఠాలు నేర్చుకుంటోన్నట్లు తెలిసింది. ఇందులో అల్లరి మనస్తత్వం తో పాటు ఆత్మస్థైర్యం కలబోసిన డిఫరెంట్ క్యారెక్టర్ లో శ్రీలీల కనిపించ బోతున్నట్లు సమాచారం.ఐతే శ్రీలీల నటన ఈ మూవీ కి ప్రధాన ఆకర్షణ గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారు.ఈ సినిమా లో బాలకృష్ణ కూతురి గా శ్రీలీల నటిస్తోన్నట్లు ప్రచారం జరుగు తోంది. కమర్షియల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ లో గత వారమే జాయినైంది శ్రీలీల. ఈ మూవీ శ్రీలీల కేరిర్ ను ఇంకో మెట్టు పైకి ఎక్కిస్తుంది అని అభి మానులు భావిస్తున్నారు. ఈ సినిమా కోసం ఆమె ముప్పై రోజుల పాటు డేట్స్ కేటాయించినట్లు చెబు తున్నారు. ఎన్‌బీకే 108 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ సినిమా లో కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. శరత్ కుమార్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్ని పోషిస్తున్నారు.కాగా ప్రస్తుతం మహేష్ - త్రివిక్రమ్ మూవీతో పాటు వైష్ణవ్ తేజ్, నితిన్, నవీన్ పొలిశెట్టి లతో సినిమా లు చేస్తోంది శ్రీలీల. వీటి తో పాటు మరో నాలుగు సినిమాల్ని ఆమె అంగీక రించినట్లు సమాచారం.





# ఎన్టీఆర్ షాకింగ్
## కామెంట్స్ వైరల్

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ విశ్వక్ సేన్ నటించిన దాస్ కా ధమ్కీ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు గెస్ట్ గా హాజరైన సంగతి తెలిసిందే. ఈ ఈవెంట్ లో ఎన్టీఆర్ మాట్లాడుతూ చెప్పిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విశ్వక్ సేన్ మాట్లాడిన విధంగా నేను మాట్లాడలేనని విశ్వక్ నాకంటే ఎక్కువ మాట్లాడతాడని తారక్ పేర్కొన్నారు. నా మూడ్ బాగోకపోతే నేను చూసే సినిమాలలో ఈ నగరానికి ఏమైంది మూవీ కూడా ఒకటని ఎన్టీఆర్ కామెంట్లు చేశారు. ఆ మూవీలో విశ్వక్ కామెడీ చేయకుండా నవ్విస్తాడని ఎంటర్టైన్ చేస్తూనే లోపల బాధను దాచుకుంటాడని అలా నటించడం కష్టమని ఎన్టీఆర్ తెలిపారు. డైరెక్టర్ గా కూడా విశ్వక్ సేన్ టాలెంటెడ్ అని అశోకవనంలో అర్జున కళ్యాణం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వెళ్లాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల కుదరలేదని తారక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. యాటిట్యూడ్ తో మాట్లాడే విశ్వక్ సేన్ అంత సాఫ్ట్ క్యారెక్టర్ లో నటించడం చూసి ఆశ్చర్యపోయానని ఎన్టీఆర్ చెప్పుకొచ్చారు. హిట్ సినిమా చూసి ఆశ్చర్యపోయానని ఆ సినిమాలో విశ్వక్ సేన్ బ్యాలెన్డ్ గా నటించాడని ఎన్టీఆర్ కామెంట్లు చేశారు. దాస్ కా ధమ్కీ తర్వాత విశ్వక్ సేన్ డైరెక్షన్ మానేయాలని కోరుకుంటున్నానని కొత్తవాళ్లకు ఛాన్స్ ఇవ్వాలి కాబట్టి అతను డైరెక్షన్ మానేయాలని తారక్ చెప్పుకొచ్చారు. ఈ సినిమాకు ఉన్నదంతా పెట్టేశా నువ్వు ఈవెంట్ కు రావాలి అని విశ్వక్ సేన్ చెబుతుంటే బాధేసిందని ఎన్టీఆర్ అన్నారు. సినిమా అంటే విశ్వక్ సేన్ కు ఎంత ఇష్టమో అప్పుడు అర్థమైందని యంగ్ టైగర్ ఎన్టీఆర్ చెప్పుకొచ్చారు. ఆర్.ఆర్.ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు అవార్డ్ రావడానికి ఈ సినిమాకు కష్టపడిన వాళ్లతో పాటు ఆడియన్స్ కూడా కారణమని ఎన్టీఆర్ తెలిపారు.

# నాని 'దసరా' మూవీ మరో రికార్డు..

నాచురల్ స్టార్ నాని గతేడాది 'అంటే సుందరానికీ' మూవీ విడుదలైన బాక్సాఫీస్ దగ్గర సరైన ఫలితాన్ని అందుకోలేదు. నిడివి పెద్దది కావడంతో పాటు అరిగిపోయిన పాత స్టోరీని ప్రేక్షకుల మీదకు రుద్దారనే కామెంట్స్ కూడా వినపడ్డాయి. అది అలా ఉంటే నాని కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో 'దసరా' అనే ఓ మాస్ యాక్షన్ సినిమాను చేస్తోన్నసంగతి తెలిసిందే.కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించింది. ఇప్పటికే సెన్సార్ వాళ్లు ఈ చిత్రానికి సర్టిఫికేట్ జారీ చేశారు. ఇప్పటికే ప్యాన్ ఇండియా లెవల్లో విడుదలైన ట్రైలర్‌కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. పూర్తి తెలంగాణ యాసలో నాని పలికిన డైలాగులు ఓ రేంజ్‌లో ఉన్నాయి. ఈ సినిమాలో నాని ధరణి పాత్రలో నటిస్తున్నారు. కీర్తి సురేష్ వెన్నెలగా కనిపించనుంది. సింగరేణి నేపథ్యంలో భారీగా వస్తోన్న ఈ చిత్రాన్ని మార్చి 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్‌గా ప్యాన్ ఇండియా లెవల్లో రిలీజ్ కానుంది.హీరోగా నాని ఇదే తొలి ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్. ఇక ఈ సినిమాలో ప్రముఖ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో విలన్ పాత్రలో కనిపించనున్నారు.ఈ సినిమా బిజినెస్ విషయానికి వస్తే.. టీజర్, ట్రైలర్‌తో దుమ్ములేపిన దసరాకు ఓ రేంజ్‌లో బిజినెస్ జరుగింది. ఈ సినిమా థియేట్రికల్ రైట్స్‌ను దిల్ రాజు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను రూ. 28 కోట్లకు కొనుగోలు చేసినట్లు సమాచారం. పెరుగుతున్న డిమాండ్ కారణంగా తెలుగు రాష్ట్రాలల్లో వివిధ ప్రాంతాలకు రూ. 40 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరిగే అవకాశం ఉందని అంటున్నాయి ట్రేడ్ వర్గాలు. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల రైట్స్‌ను ముందుగా చదలవాడ శ్రీనివాస్ విడుదలకు రెండు నెలల ముందేరూ. 24 కోట్ల రేంజ్ రేటుకి సొంతం చేసుకోగా.. ఆయన దగ్గర నుంచి నిర్మాత దిల్ రాజు రూ. 28 కోట్ల రేంజ్‌లో రేటు చెల్లించి దక్కించుకున్నాడని సమాచారం. ఇక సినిమా హిట్ టాక్ వస్తే.. నాని కెరీర్‌లోని బిగ్గెస్ట్ హిట్‌గా దసరా నిలిచిపోనుంది. ఈ సినిమా యూఎస్‌లో 600పైగా లోకేషన్స్‌లో వివిధ భాషల్లో విడుదల కానుంది.





# కీర్తీ లవర్‌గా ఈ యువ హీరో.!

ప్రస్తుతం టాలీవుడ్ మరియు కోలీవుడ్ యంగ్ హీరోయిన్ కీర్తి సురేష్ పలు క్రేజీ సినిమాలతో రెడీ గా ఉన్న సంగతి తెలిసిందే. వాటిలో ఈ నెలలో రిలీజ్ కి రాబోతున్న దసరా ఒకటి కాగా చివరగా అయితే ఈ హీరోయిన్ 'సర్కారు వారి పాట' లో కనిపించింది.ఇక వీటితో పాటుగా ఓ మెగా ప్రాజెక్ట్ మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న అవైటెడ్ సినిమా "భోళా శంకర్" లో కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే.కాగా ఈ సినిమాలో అయితే కీర్తి చిరంజీవికి సోదరి పాత్రలో నటిస్తుంది. అయితే ఇప్పుడు లేటెస్ట్ గా చిత్ర యూనిట్ ఓ మెగా అప్డేట్ ఇచ్చారు. అక్కినేని వారి యంగ్ హీరో సుశాంత్ కూడా ఈ సినిమాలో నటిస్తున్నట్టుగా తాజాగా అనౌన్స్ చేయగా ఈ సినిమాలో సుశాంత్ రోల్ ఏంటి అనేది తెలుస్తుంది.కాగా ఈ సినిమాలో సుశాంత్ అయితే కీర్తి సురేష్ కి లవర్ గా కనిపించనున్నాడట. సినిమాలో మంచి స్పేస్ కూడా ఈ యువ హీరోకి దక్కినట్టుగా సినీ వర్గాల నుంచి టాక్. దీనితో అయితే ఈ సినిమా మరింత ఇంట్రెస్టింగ్ గా ఇప్పుడు మారుతుంది.

Printed Published and Owner by KURAKULA NARSIMHA RAO Pablished at MIG 62/2,3 Rd Phase,Beside Ramya Ground,KPHB Colony,Kukatpally Medchal Malkajigiri Hyderabad Telangana State 5000072. www.gramadandora.com ph: 9493531417.